నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 15 మార్చి 2024 | www.navatelangana.com

సీఎం, ఆరోగ్యశాఖ మంత్రి ఫ్లెక్సీలకు పాలాభిషేకం



నవతెలంగాణ-మునిపల్లి

16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ.. గురువారం మండల కేంద్రమైన మునిపల్లి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఫ్లెక్సీలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అన్ని వర్గాల వారికి చేయూతనందించేందుకు ఈ కార్పొరేషన్లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సతీష్, ఎంపీటీసీలు పాండు, రాధాబాయి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, నాయకులు నర్సింహ్మా గౌడ్, రుద్ర క్రిష్ణ, సంగన్న, రేగోటి నరేష్, వీరన్న పటేల్, మల్లికార్జున్‌పల్లి దిడ్గి పాండు, చిన్నచెల్మెడ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలో గల 600 మంది పదో తరగతి విద్యార్థులకు శివ్వంపేట ఉన్నత పాఠశాలలో గురువారం సన్‌రైజ్ హాస్పిటల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో పరీక్షా ప్యాడ్‌లు, పెన్సిళ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదివాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉత్తీర్ణతలో పుల్కల్ ఉమ్మడి మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ స్వామి గౌడ్, డాక్టర్ మల్లిక, మండల విద్యాధికారి అంజయ్య, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉపాధ్యాయులు శ్రీకాంత్, సురేష్ బాబు, రవి, సీఆర్పీలు వినయ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కంచెకు తగిలి రైతు మృతి



నవతెలంగాణ-కల్హేర్

అడవి జంతువుల నుంచి పంటను రక్షించుకునేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచె తగిలి ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన సిర్గాపూర్ మండలంలోని ఖాజాపూర్‌లో గురువారం జరిగింది. ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వడ్త్య శ్రీను అనే రైతు తాను సాగు చేస్తున్న జొన్న పంటను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి పంట చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేశాడు. అయితే రోజూ రాత్రి సరఫరా ఉంచుతూ.. ఉదయం తీసేవాడు. ఆదివారం రోజున విద్యుత్ సరఫరాను బంద్ చేయడం మర్చిపోయాడు. ఈ క్రమంలో అంతర్గామా జైపాల్ పచ్చిగడ్డి కోసం తన పొలం పక్కన ఉన్న వడ్త్య శ్రీను జొన్న పంట వద్దకు వెళ్లి.. కంచె దాటేందుకు ప్రయత్నించగా విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సిర్గాపూర్ ఎస్ఐ మహిపాల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని చేరుకొని సందర్శించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ప్రాంత ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నక్సలైట్ల పేరుతో బ్యానర్ ఏర్పాటు చేసిన నిందితుల అరెస్టు



నవతెలంగాణ-తొగుట

నక్సలైట్ల పేరుతో బ్యానర్, వాల్ రైటింగ్స్ చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం తొగుట పోలీస్ స్టేషన్‌లో సీఐ లతీఫ్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

ఇటీవల మండలంలోని పెద్దమసాన్‌పల్లి మధుర గ్రామమైన ఇందిరానగర్‌లో హెటిరో ఫార్మా కంపనీ (హానర్ ఇన్ఫ్రా ఎస్టేట్స్ లిమిటెడ్ హైదరాబాద్)కి సంబంధించిన భూమిలో ఆ కంపెనీకి వ్యతిరేకంగా సీపీఐ మావోయిస్టు పేరుతో గోడలపై రాతలు వెలిశాయి. అదేరోజు పెద్దమసాన్‌పల్లి గ్రామ శివారులో గల పన్యాల ఎల్లారెడ్డి వ్యవసాయ భూమి వద్ద ఒక బ్యానర్ కూడా ఏర్పాటు చేశారు. అయితే గురువారం రోజున రాజు అనే యువకుడు, అతని స్నేహితుడు యాక్టివా బండిపై తొగుటకు వస్తుండగా ఎస్ఐ బి.లింగం, సిబ్బందితో కలసి వారిని పట్టుకొని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇందిరానగర్ గ్రామానికి చెందిన బోనాల రాజు, అలియాస్ గగన్ హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతనికి ఇందిరానగర్ గ్రామ శివారులో ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో నాలుగు ఎకరాల 23 గుంటల భూమిని 2014లో హెట్రో కంపెనీకి విక్రయించారు. మిగతా ఎకరం భూమిలో అతని తల్లి వ్యవసాయం చేస్తున్నది. అయితే ఇటీవలే హెటిరో కంపెనీ వారి భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్నారని.. ఉన్న ఎకరం కూడా కంపెనీలో పోతుందని రాజుకు తెలిసింది. ఆ భూమిని కాపాడుకునేందుకు కంపెనీ వారితో చాలాసార్లు మాట్లాడినా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో కంపెనీ వారిని భయపెట్టాలనే ఉద్దేశంతో.. మహారాష్ట్రకు చెందిన స్నేహితుడు యాష్ అజయ్ మహత్‌కు తన బాధను చెప్పాడు. మావోయిస్టులమని చెప్పి భయ పెట్టిస్తే కంపెనీ వారు రాజుకు తన ఎకరం భూమి ఇస్తారని ఇద్దరూ అనుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 9న అర్ధరాత్రి ఇద్దరూ కలిసి ముందుగా పన్యాల ఎల్లారెడ్డి వ్యవసాయం భూమి వద్ద ముందుగా ఎర్రరంగు బ్యానర్ ఏర్పాటు చేశారు. అనంతరం కంపెనీ భూమిలో సెక్యూరిటీ రూమ్ వద్ద కలర్ డబ్బాలతో గోడలపై మావోయిస్టు హెచ్చరిక అని రాశారు. ఈ విషయాన్ని పోలీసుల విచారణలో ఇద్దరు ఒప్పుకున్నారు. కాగా వారి వద్ద నుంచి సెల్ ఫోను, యాక్టివా బండిని సీజ్ చేసినట్టు సీఐ తెలిపారు. అదేవిధంగా పెద్దమసాన్‌పల్లి గ్రామంలో కట్టిన ఎరుపు రంగు జెండాను, సెక్యూరిటీ రూమ్ వద్ద పడేసిన కలర్ డబ్బాను, బ్రష్‌ను, రాజు ఇంటి వద్ద వేసుకున్న డ్రెస్సు, తన ఇంట్లో గల తెలుపు రంగు కలర్ డబ్బాలను సీజ్ చేశామన్నారు. నిందితుల్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.లింగం, ఏఎస్ఐ రాంరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

జియో ట్యాగింగ్‌ను రద్దు చేయాలి



నవతెలంగాణ-కంది

ఉపాధి హామీ పనుల్లో జియో ట్యాగింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సిములు డిమాండ్ చేశారు. మండలంలోని ఉపాధి హామీ పని ప్రదేశాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. ఉపాధిలో అనేక మార్పులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని కూలీలు గద్దె దించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం చేతిలోకి తీసుకొని పనుల్లో అనేక మార్పులను చేసిందన్నారు. జియో ట్యాగింగ్ పేరుతో వర్క్‌ఐడీ దగ్గర ఫోటోలు తీసి కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అనేక ఇబ్బందులు ఎదురుకొనేలా చేస్తున్నదన్నారు. బడ్జెట్‌లో కూడా నిధుల్ని తగ్గిస్తున్నదన్నారు. అంతేకాకుండా పెట్టిన బడ్జెట్లో కూడా గతేడాది చేసిన పనులకే సరిపోయేలా ఉన్నదన్నారు. బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయిస్తే తప్పా.. ఉపాధి పనులు దొరికే పరిస్థితి లేదన్నారు. రోజుకు ఎనిమిది వందల రూపాయలు కూలీలకిస్తే తప్పా.. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలు బతికే పరిస్థితి లేదన్నారు. ఏడాదిలో రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి బకాయిలు వెంటనే ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, లక్ష్మయ్య, సుజాత, గ్రామ కూలీలు పాల్గొన్నారు.

మార్క్స్ ఆశయ సాధనకు పనిచేస్తాం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత 'మానవుడు' కారల్ మార్క్స్ అని.. ఆయన ఆశయ సాధనకు పనిచేస్తామని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. మార్క్స్ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనుగడ కోసం ప్రకృతితో పోరాడుతూ.. మహోన్నత వ్యక్తుల్లో కారల్ మార్క్స్ అగ్రగణ్యుడు అన్నారు. మానవ చరిత్రలోనే అత్యంత అభివృద్ధి చెందిన దశలో మార్క్స్ పుట్టాడని.. ఒక గొప్ప చరిత్రను సృష్టించాడన్నారు. అనితర సాధ్యమైన కృషితో మానవజాతిని ప్రభావితం చేశాడన్నారు. ఆయన మరణించి 141 ఏండ్లు గడిచినా.. ఇంకా ప్రభావితం చేస్తూనే వున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మోసప్ప, సతీష్, విజయకుమార్, శ్రీపతి, చంద్రశేఖర్, అరుణ్ పాల్గొన్నారు.

కష్టపడి చదివి.. ఉన్నత స్థాయికి చేరుకోవాలి




నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని డాకూరు గ్రామంలో వెన్నెల యువజన సంఘం అధ్యక్షులు కలాలి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ఎస్ఐ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతీయేడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్న వెన్నెల యువజన సంఘం అధ్యక్షులు రమేష్ గౌడ్, సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బండి కృష్ణ, అక్సాన్పల్లి పిఎ సిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అజయ్, పద్మారావు, దుర్గయ్య పంచాయతీ కార్యదర్శి వినీత్ కుమార్, వెన్నెల యువజన సంఘం సభ్యులు, అధ్యాపక బృందం చంద్రశేఖర్, సర్దార్, మాధవి, జ్యోతి పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో..
ట్రయాంగిల్ పోరు

- బీజేపీ నుంచి పాత ఎంపీ బీబీ పాటిల్
- కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సురేష్ షెట్కర్
- బీఆర్ఎస్ నుంచి గాలి అనిల్‌కుమార్ పోటీ
- ముగ్గురూ గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన వాళ్లే
- పాటిల్, షెట్కర్ ఎంపీలుగా పనియగా.. విజయం కోసం గాలి అన్వేషణ
- ముగ్గురిదీ బీసీ వాదమే.. ఓటరు ఆధరణ ఎవరికో?





బీబీ పాటిల్



సురేష్ కుమార్ షెట్కర్



గాలి అనిల్‌కుమార్

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ట్రయాంగిల్ పోరు సాగనుంది. ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడు పార్టీలు కూడా ఎంపీ అభ్యర్థుల్ని ప్రకటించాయి. దీంతో త్రిముఖ పోటీ అనివార్యమైంది. బీజేపీ నుంచి పాత ఎంపీ బీబీ పాటిల్ పోటీ చేయనుండగా కాంగ్రెస్ నుంచి కూడా మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ బరిలోకి దిగనున్నారు. బీఆర్ఎస్ నుంచి మాత్రం గత ఎన్నికల్లో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన గాలి అనిల్‌కుమార్ రంగంలో నిలుస్తున్నారు. ముగ్గురు కూడా బీసీ వాదంతోనే ఓటర్ల మద్దతు కోరుతున్నారు. బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ రెండు సార్లు బీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచారు. మూడో సారి మాత్రం కాషాయ పార్టీలో చేరి పోటీ చేస్తున్నారు. సురేష్ షెట్కర్ మాత్రం ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసి ఎంపీగా టికెట్ దక్కించుకుని మరో సారి పార్లమెంట్‌లో అడుగు పెట్టాలని చూస్తున్నారు. ఒక సారి ఓటమిని చవిచూసిన గాలి అనిల్‌కుమార్ ఈ సారి జహీరాబాద్‌లో తన అదృష్టాన్ని పరిశీలించుకోనున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్, కామారెడ్డి, జుక్కల్, ఎల్లారెడ్డి, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. బీసీ సామాజిక వర్గం ఓట్లు బలంగా ఉన్న నియోజకవర్గం కావడంతో మూడు పార్టీలు సైతం బీసీ అభ్యర్థులనే పోటీకి దింపుతున్నాయి. లింగాయత్ సామాజిక వర్గం నుంచి ఇద్దరు, మున్నూరుకాపు నుంచి ఒకరు పోటీ చేస్తున్నందున నియోజకవర్గంలోని బీసీ ఓటర్లు ఎవర్ని ఆధరిస్తారో అనేది ఆసక్తిగా మారింది. సామాజిక అంశమే కాకుండా అభ్యర్థి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీ విధి విధానాలు, ఆ పార్టీలు ప్రభుత్వంలో ఉండి ప్రజలకు చేసిన మేలు, కీడు ఏమిటీ అనే అంశాలు, అభ్యర్థి వ్యక్తిత్వం, ఆర్థిక వనరులు కూడా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశంలేక పోలేదు. ముగ్గురు అభ్యర్థులు కూడా బలమైన ఆర్థిక వనరులున్న వాళ్లే కావడంతో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు ఈ సారి ఖరీదుగా మారబోతున్నాయనే చర్చ నియోకజవర్గంలో వ్యక్తమవుతోంది.

ఆరు గ్యారంటీలపై షెట్కర్ ఆశలు..

కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ తన వ్యక్తిగత పలుకుబడి, సంబంధాలతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపైనే ఆశలు పెట్టుకున్నారు. అందోల్, నారాయణఖేడ్, జుక్కల్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఏడు నియోజకవర్గాలకు గాను నాలుగు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలుండడంతో పాటు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ సైతం ఇదే పార్లమెంట్ నియోకజవర్గం పరిధిలోని అందోల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. షెట్కర్ 2009ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. 2014 ఎన్నికల్లో నూ పోటీ చేసిన ఆయన గులాబీ పార్టీ చేతిలో ఓటమిపాలయ్యారు. 2019 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. కాంగ్రెస్ నుంచి మదన్‌మోహన్ పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతోనే ఓటమి పాలయ్యారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేల సంఖ్య అధికంగా ఉండడమే కాకుండా బలమైన క్యాడర్ ఉందనే ధీమా ఉంది. ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నందున ప్రజల్లో మంచి ఆధరణ ఉందని లెక్కలేస్తున్నారు. షెట్కర్‌కు తన సామాజికత కూడా కలిసొస్తుందని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఇటీవల లింగాయత్ సామాజిక వర్గం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంలో షెట్కర్ కృషి ఉందని ఆ సామాజికవర్గంలో చర్చ వినిపిస్తుంది.

మోదీ హవాపైనే పాటిల్ ఆశలు

బీజేపీ నుంచి పోటీ చేస్తున్న బీబీ పాటిల్ రెండు సార్లు ఎంపీగా పనిచేశారు. నియోజకవర్గంలో ఎంపీగా చెప్పుకోదగిన అభివృద్ధి పనులేమీ చేసింది లేదనే అభిప్రాయముంది. పదేళ్లు ఎంపీగా ఉన్నందున సహజంగానే వ్యతిరేకత వ్యక్తవవుతుంది. కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే గెల్చినా ఆయన వ్యక్తిగతమైన ఆధరణ తప్ప బీజేపీకి సంస్థాగత బలముండి గెల్చింది లేదు. మిగతా ఆరు నియోజకవర్గాల్లోనూ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు చెప్పుకోదగిన ఓట్లేమి పోలవ్వలేదు. వెనుకబడిన జహీరాబాద్ పార్లమెంట్ నియోకజవర్గంలో రైల్వే లైన్ల విస్తరణ, పరిశ్రమల ఏర్పాటు విషయంలో పాటిల్ చేసిన ప్రయత్నం ఏమీలేదనే అభిప్రాయమూ ఉంది. అయితే ఆయనకు పుష్కలమైన ఆర్థిక వనరులున్నాయనే చర్చ ఉంది. తన సామాజికత కూడా ప్రభావం చూపుతుందనే అంచనాల్లో బీజేపీ శ్రేణులున్నాయి. బీఆర్ఎస్‌లో పదేళ్లు ఎంపీగా పనిచేసినందున ఆ పార్టీ నుంచి తన అనుచరులు బీజేపీలో చేరడంలో బీఆర్ఎస్ ఓట్లను రాబట్టే అవకాశంలేకపోలేదంటున్నారు. పైగా ప్రధాని మోడీ హవాపైనే పాటిల్ ఆశలు పెట్టుకున్నారంటున్నారు. దేశంలో మోడీ హవా పనిచేస్తే జహీరాబాద్‌లో కూడా తనకు కలిసొస్తుందనే ధీమాలో ఉన్నారు.

గెలుపు కోసం గాలి అన్వేషణ..

గాలి అనిల్‌కుమార్ ఈ సారి పార్లమెంట్‌లో అడుగు పెట్టాలనే పట్టుదలతో గెలుపు కోసం అన్వేషిస్తున్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్, పటాన్‌చెరు ఎమ్మెల్యే టికెట్ కోసం గట్టి ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో పార్టీని వీడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ టికెట్ ఇస్తామని కేసీఆర్ హామీ ఇవ్వడంతో అనిల్ బీఆర్ఎస్‌లో చేరి నర్సాపూర్‌లో సునీతాలక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేశారు. హామీ మేరకు మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరినప్పటికీ ఆ టికెట్‌ను వంటేరు ప్రతాపరెడ్డికి హామీ ఇచ్చినందున గాలి అనిల్‌కుమార్‌కు జహీరాబాద్ టికెట్ కేటాయించారు. మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన గాలి అనిల్‌కుమార్ బీసీ వాదంలో బీఆర్ఎస్ తర పున బరిలో దిగుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ఓట్లు లక్షన్నర వరకు ఉన్నాయి. జహీరాబాద్, బాన్సువాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచారు. మిగతా ఐదు చోట్ల కూడా కొద్ది తేడాతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఓడిపోయారు. దీంతో బలమైన పార్టీగా ఉండడమే కాకుండా సామాజికత, పుష్కలమైన ఆర్థిక వనరులు ఆయనకు కలిసొస్తాయని బావిస్తున్నారు.



నాలా కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రోడ్డు నాలా స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిద్ధార్థనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జి.మల్లయ్య మాట్లాడుతూ.. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని సిద్దార్థనగర్‌లో 196/2లో ఉన్న రోడ్డు, నాలా స్థలాన్ని కొందరు ఆక్రమంచి నిర్మాణాలు చేస్తున్నారన్నారు. వారిపై చర్యలు తీసుకొని కబ్జాలను తొలగించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సుదర్శన్, రాములుగౌడ్,సైమన్, నర్సింలు, సుధాకర్, నర్సింలుఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర పాల్గొన్నారు.

నా శక్తినంత అభివృద్ధికే ధారపోస్తా

- మండలంలో తాగునీటి సమస్య ఉండొద్దు
- గౌరవెల్లి ప్రాజెక్టు నీళ్ళు అందిస్తాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-అక్కన్నపేట

ప్రతీ క్షణం ప్రజా సంక్షేమానికే కృషి చేస్తానని.. తన శక్తినంతా అభివృద్ధి కోసమే ధారపోస్తానని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అక్కన్నపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటలాడుతూ.. అక్కన్నపేట మండలంలో ఎలాంటి తాగునీటి లేకుండా చేస్తానన్నారు. అందుకు 3కోట్ల 40 లక్షల నిధులు కూడా కేటాయించినట్టు చెప్పారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఇప్పటికే వంటగ్యాస్ పై రూ.500 సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, బస్సు ప్రయాణం అందిస్తున్నామని గుర్తు చేశారు. అలాగే పేదల కోసం నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 3500 అందిస్తామన్నారు.



ప్రతి పాఠశాలలో టాయిలెట్స్, కిచెన్స్, క్లాస్ రూమ్స్ సమస్యలు లేకుండా చూడాలని, దీనికోసం ఎంఈఓ, స్థానిక నాయకులు కృషి చేయాలని అన్నారు. స్కూల్స్ కు సంబంధించి ఎలాంటి సమస్య వెంటనే తెలియజేయాలన్నారు. స్కూల్ బాగుంటేనే విద్యార్థులకు అద్భుతమైన విద్య అందుతుందన్నారు. అలాగే హుస్నాబాద్ వంద పడకల ఆసుపత్రిని 250 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామన్నారు. అనబేరి ప్రభాకర్‌రావు విగ్రహం, పొట్లపల్లి దేవాలయం, ఎల్లమ్మ చెరువు అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే రేషన్ కార్డు లేని వారందరికీ త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు. రైతు భరోసా కింద రైతులకు బోనస్ కూడా అందజేస్తామన్నారు. అంతేకాకుండా అక్కన్నపేటకు ఏ ఏ కార్యాలయం కావాలో నివేదిక తయారుచేసి ఇస్తే వాటికోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే హుస్నాబాద్ ప్రజల చిరకాల వాంఛ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని, త్వరలోనే నియోజకవర్గ ప్రజలకు నీరు అందుతుందని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ అంటే పొన్నం ప్రభాకర్ అనే విధంగా, శక్తినంతధార పోసి అభివృద్ధికి పాటుపడతానన్నారు. అనంతరం అనారోగ్యానికి గురైన మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కరెంటోతు రవి, సీనియర్ నాయకులు దాసరి కృష్ణను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ బీలు నాయక్, జడ్పిటిసి భూక్య మంగా, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ఎంపీటీసీలు సాంబరాజు, శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు దాము, మునిరాజు, పరుశురాం, పులికాశి రమేష్, ఐలయ్య, బుర్ర ప్రభాకర్, బండి కుమార్, చింతల మల్లారెడ్డి, బందారపు శ్రీనివాస్, రాజయ్య, పొడిచెట్టి వెంకటయ్య, గంపల శ్రీనివాస్, లింగాల కనకయ్య, శ్రీనివాస్, చింతల బాలరాజు, దామిడి మల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి

- 2021 జూన్‌లో ఇచ్చిన 5 రంగాలు గెజిట్ చేయాలి
- సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ లో పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్.ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చుక్క రాములు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ 1948 కనీస వేతనాల చట్టం ఆధారంగా కనీస వేతనాలు నిర్ణయిస్తూ 2024 జనవరి 29న ప్రాథమిక నోటిఫికేషన్స్ జారీ చేసింది. 2024 మార్చి 31 లోపు అభ్యంతరాలు, సూచనలు తెలియజేయమని కార్మిక సంఘాలకు అధికారులు జీఓలు పంపారు. సదరు జీఓలను పరిశీలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెరిగిన ధరల ఆధారంగా పెంచలేదు. ఈ నిర్ణయం కార్మికుల కడుపులు కొట్టి, యజమానుల బొజ్జలు నింపేదిగా ఉన్నది. కార్మికుల కనీస అవసరాలను కూడా పరిగణలోకి తీసుకోలేదు. కార్మిక సంఘం డిమాండ్లను పక్కన పెట్టింది. కనీస వేతనాల సలహా మండలి



(2014-2023) సూచనలూ పట్టించుకోలేదు. యాజమాన్య సంఘాలకు తలొగ్గినట్లు ఉన్నది.కొత్త సీసాలో పాత సారా మాదిరి పాత జీఓల మూల వేతనానికి, పెరిగిన డిఏ పాయింట్ల రేట్లను కలిపి కొత్తగా మూల వేతనం నిర్ణయించింది. దీనివల్ల కార్మికుల వేతనాలు ఏమాత్రం పెరగకపోగా పెరిగిన ధరల ప్రకారం చూస్తే ఇంకా బాగా తగ్గాయి. ఈ విధానాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది అని అన్నారు.. ఆక్రాయిడ్ ఫార్ములా, సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం శాస్త్రీయంగా కనీస వేతనాలు నిర్ణయించాలని చుక్కరాములు కోరారు. పెరిగిన ధరల ఆధారంగా కనీస వేతనం రూ. 26,000లకు తగ్గకుండా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. శాస్త్రీయంగా లెక్కిస్తే పెరిగిన ధరల ఆధారంగా నేడు రూ.28,223లు ఈ ఆదాయం ఉంటేనే కార్మిక కుటుంబం బతుకుతుందన్నారు. రాష్ట్రంలో ఈ విధానం అమలు చేయకుండా కార్మికులకు అన్యాయం చేసే విధంగా జీఓలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేండ్ల పాటు వేతనాల సవరణలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసి కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెంచాల్సింది పోయి ఇంకా తగ్గించి తన వర్గ నైజాన్ని చాటుకున్నదన్నారు. వేతనాలు పెంచకుంటే పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సీఐటీయు జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, ఎం. పద్మ జిల్లా కోశాధికారి జి. భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, సింగిరెడ్డి చంద్రారెడ్డి, ఇప్పకాయల శోభ,జిల్లా కమిటీ సభ్యులు రాళ్ళ బండి భాస్కర్, మామిడాల కనకయ్య, చింతల వెంకటయ్య, రాపాక కుమార్,ఎల్లయ్య,జిల్లా నాయకులు వసంత, అంజయ్య, వెంకటచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలు గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-జోగిపేట

అంబేద్కర్ ఆశయాలు గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆందోల్ మండలాధ్యక్షులు రాజు సూచించారు. జోగిపేటలోని అంబేద్కర్ భవనంలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. అనంతరం కొంతమంది సభ్యులు అంబేద్కర్ యువజన సంఘంలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భుజంగరావు, ఉపాధ్యక్షులు మలశేశం, ప్రధానకార్యదర్శి కృష్ణ, ఆనంద్, అనిల్, దుర్గేష్, సాయి తేజ, పోచయ్య, సాయి, చింటు తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి ముఖ్యం

అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆటల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని, ఎప్పుడూ ఓటమికి కుంగిపోకూడదని ప్రముఖ శిక్షకుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ ఉద్బోధించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ 'గస్టో- 2024' పేరిట నిర్వహిస్తున్న అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలను గురువారం క్రీడా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్యత, క్రీడాస్ఫూర్తి, దృఢత్వం వంటి లక్షణాలను పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆయా పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని, క్రీడల యొక్క నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబించాలంటూ క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా ఆయా వ్యక్తులు సమాజంలో ఎలా కలిసిపోవాలో, జట్టులో సమర్థవంతంగా ఎలా పనిచేయాలో నేర్చుకుంటారని చెప్పారు. అభ్యాసం చేసేటప్పుడూ, పోటీ పడేటప్పుడు, రెండు సందర్భాల్లోనూ క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరించారు. వినూత్న ఆలోచనలతో పాటు క్రీడల వల్ల ఒనగూరే బహుముఖ ప్రయోజనాలను రమేష్ వివరించారు. మానసిక



ఉల్లాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడల ప్రాముఖ్యతను సభాధ్యక్షత వహించిన గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీఏసీఏస్‌ఆర్ వర్మ వివరించారు, క్రీడల పట్ల ఉత్సాహం, నిబద్ధతతో గస్టోలో పాల్గొంటున్న క్రీడాకారులను స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి అభినందించారు. మూడు రోజుల పోటీల గురించి స్పోర్ట్స్ మేనేజర్ తపస్వి వివరించారు.ఈ టోర్నమెంట్ క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, చెస్, బాస్కెట్బాల్ వంటి వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని దాదాపు 26 కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన జట్లు వివిధ పోటీలలో పాల్గొంటున్నాయి. గస్టోలో పాల్గొనే వారిలో అథ్లెటిసిజం, క్రీడా నైపుణ్యం, ఐక్యతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నేటితో ముగియనున్నాయి.

కార్మిక వర్గం చేతిలో ఆయుధం కారల్ మార్క్స్

- దోపిడి వ్యవస్థ నిర్మూలనకు మార్గం చూపిన మహోన్నతుడు మార్క్స్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

దోపిడీ వ్యవస్థ నిర్మూలనకు మార్గం చూపి.. కార్మిక వర్గం చేతిలో ఓ ఆయుధంలో కారల్ మార్క్స్ పేరుగాంచారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. మార్క్స్ వర్ధంతి సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం కారల్‌మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి.. పోరాడితే పోయేదేమిలేదు బానిస సంకెళ్లు తప్పా' అని కార్మికవర్గం చేతిలో ఒక వజ్రాయుధంగా కారల్ మార్క్స్ మారాడన్నారు. సమాజంలో అసమానతలకు కారణం శ్రమ దోపిడీ అని.. ఆ దోపిడీ నుంచి విముక్తి చేస్తే అన్నిరకాల అసమానతల నుంచి విముక్తి లభిస్తుందని తెలియజేశారన్నారు. మార్క్స్ కంటే ముందు తత్వవేత్తలు సమాజాన్ని చాలారకాలుగా అధ్యయనం చేశారని.. అయితే అధ్యయనం చేయడమే కాదు దాన్ని మార్చాలని చెప్పిన ఏకైక వ్యక్తి మార్క్స్ అని అన్నారు. సమాజ మార్పుకు వర్గపోరాటాలే చోధక శక్తిగా పని చేస్తాయని.. కార్మిక వర్గానికి కమ్యూనిస్టు పార్టీ అగ్రగామి దళంగా పని చేయాలని చెప్పారన్నారు.



పెట్టుబడి దారి వ్యవస్థ అసమానాలతో కూడి ఉంటుందన్నారు. సంపద కొంతమంది దగ్గర పోగుబడి కోట్లాది మంది పేదలు, నిరుపేదలు అవుతారు అని మార్క్స్ చెప్పారని.. ప్రస్తుతం దేశంలో సంపద కొంతమంది చేతిలో పోగుబడటమే అందుకు ఉదాహరణ అన్నారు. పెట్టుబడి దారి వ్యవస్థ కూలటం ఖాయం, కార్మిక వర్గ రాజ్యం రావటం ఖాయం అని.. అందుకోసం కమ్యూనిస్టులు, కార్మికవర్గం మార్క్స్ చూపిన బాటలో పయనించటమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశ్, మానిక్, నాయకులు కృష్ణ, బాబు రావు, సాయిలు తదితరులున్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన గూడెం మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డితో కలిసి యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి గురువారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రతీయేడు వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం స్ఫూర్తిదాయకమ న్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యూసుఫ్, బిజిలి రాజు, జగదీష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాటా రాజేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ సునీతాబాయి అన్నారు. మండలంలోని హద్నూర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో గర్భిణి, బాలింతలకు గురువారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు, అన్న ప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతాబాయి మాట్లాడుతూ.. ప్రతీనెల గర్భిణీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రసవం అయిన వెంటనే ముర్రుపాలను పిల్లలకు తాగించాలన్నారు. దాంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడీ నుంచి చెబుతున్న సలహాలు, సూచనలు పాటిస్తే గర్భిణులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ అనితా కుమారి, టీచర్లు విజయలక్ష్మి, ఇందిరా, మనెమ్మ, సాహెబ్ బేగం గర్భిణీ తల్లులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా మండలాధ్యక్షుడి ఎంగేజ్మెంట్‌లో మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని మీర్ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు, మాజీ వార్డు మెంబర్, కల్హేర్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు నాందేవ్ నిఖిత ఎంగేజ్మెంట్ వేడుక నిజాంపేట మండలంలోని నాగ్ధర్ గ్రామంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన పెళ్లి జంటకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనూరు మండలాధ్యక్షులు విఠల్ రావు పాటిల్, పార్టీ కల్హేర్ మండల ఉపాధ్యక్షులు ఎన్.యాకోబ్, బోరంచ సర్పంచ్ పండ రి, నాయకులు మచ్చేందర్, కూలి బీమయ్య, అల్లామయ్య, విజయ్, కోరు డు మోహన్, గోపాల్, కురుమ అంజయ్య, రాజు,నాగగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ గంగాధర్‌ను బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

డ్రయినేజీ నీరు ఇండ్ల మధ్యకు రాకుండా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని తారా కాలేజ్ హాస్టల్ డ్రయినేజీ నీరు ఇండ్ల మధ్యలో ఆగకుండా చర్యలు తీసుకోవాలని ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంగారెడ్డి పట్టణంలోని తారా కాలేజి వద్ద ఉన్న హాస్టల్ డ్రయినేజీ నీటి లీకేజీని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇండ్ల మధ్యలో మురుగు నీరు నిల్వడంతో దుర్వాసన వెదజ ల్లుతున్నదన్నారు. అంతేకాకుండా ఆ మురుగు నీటిపై దోమలు, ఈగలు పెరుగు తున్నాయన్నారు. తద్వారా 34 వార్డు డ్రైవర్స్ కాలనీ, పోలీస్ అమర వీరుల కాలనీ, 33 వార్డు జ్యూడిషియల్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీలో నివాసం ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనారోగ్యాల బారిన కూడా పడు తున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హాస్టల్ డ్రయినేజీ నీరు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ నాయకులు రవి కుమార్ సాయి, కుమార్, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో గత కొన్నేండ్ల నివసిస్తున్న శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి రెండు కాళ్ళు సరిగా లేకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలే ఇంటికి వచ్చాడు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం డబ్బులు లేకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఎలాంటి ఇబ్బంది కలిగిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు టీ. రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి రూ.2.51లక్షల విరాళం



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి వడ్డేపల్లి మాజీ సర్పంచ్ ధర్మ అరుణ రవీందర్ రూ.2,51,000 ను విరాళంగా గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందించారు. ఈ కార్యక్ర మంలో జిన్నారం జీవన జ్యోతిర్లింగ శివాలయం కమిటీ ప్రతినిధులు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అబ్బెంద ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరిపారు. ఐదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయ ులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా విద్యాధికారిగా గడ్డె ప్రవీణ్, మండల విద్యాధికారిగా వివేక్ రాథోడ్, ప్రధాన ఉపాధ్యాయులుగా స్రవంతి, ఉపాధ్యాయులుగా అశ్విని, సంగమేశ్వర్, నిఖిల్ రెడ్డి, లోకేష్, సందీప్, యాస్మిన్, సంగ్ శెట్టి, సాయివర్ధన్, సురేష్, రోనాక్, నర్సింలు, పండరిలు వ్యవహరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీ భూమయ్య, అజ్జ రవీందర్, ఎక్కం పాండురంగారెడ్డి, స్వరూప రాణి, మంజుల, వసీంలు పాల్గొన్నారు.

రూ.5 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల కొడేకల్ గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం పనులను చేపట్టారు. గ్రామ పెద్దలు, గ్రామ కార్యదర్శి శివలీల కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు వీరారెడ్డి, రాజేశ్వర్గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యం భోజిరెడ్డి, యాదవ రెడ్డి, వీరేశం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి రూ.45 వేల విరాళం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి మాజీ జడ్పీటీసీ గడిల శ్రీకాంత్ గౌడ్ రూ.45 వేల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్‌కి ఆలయం కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

హామీలు నిలబెట్టుకోని కాంగ్రెస్ సర్కార్

నవతెలంగాణ-పుల్కల్

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలన్నింటినీ అమలు చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలికారని.. ప్రభుత్వం ఏర్పడి 90 రోజులు గడిచినా ప్రజలకిచ్చిన హామీలను చేయలేదని బీజేపీ మండలాధ్యక్షుడు కుమ్మరి పాండరి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో వేస్తున్న సీసీరోడ్లు తమ ప్రభుత్వమే వేయిస్తున్నదని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రతి గ్రామానికి రూ.15 నుంచి 20 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ డబ్బులతో రోడ్లు వేస్తూ.. వాటిని తామే వేయిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉన్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. లేనియెడల బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు.

పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగాన్ని అధిగమించొచ్చు

- సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశంలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-పటాన్‌చెరు

నూతన పరిశ్రమల స్థాపనతోనే నిరుద్యోగ సమస్యను అధిగమించొచ్చని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. గీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశంలో ఎస్పీ మాటాడుతూ.. నిరుద్యోగ యువత రోజు రోజుకి పెరిగిపో తున్న తరుణంలో ఈ సమస్యను అదిగమించాలంటే పారిశ్రామిక వేత్తలు జిల్లాలో పెట్టుబడులు పెట్టి కొత్త పరిశ్రమలు స్థాపించడం ద్వారా సమస్యను అదిగమించొచ్చన్నారు. ఏ పారిశ్రామికవేత్తలైన జిల్లాలో పెట్టుబడులు పెట్టాలంటే వారి పెటుబడులకు ఇక్కడ సరైన భద్రత, రక్షణ ఉందనే నమ్మకాన్ని వారిలో కలిగించినప్పుడే సాధ్యమౌతుందని, ఇందులో భాగంగా 2020 లో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో 'సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసియాలోనే అత్యధికంగా సంగారెడ్డి జిల్లాలో ఫర్మాతో పాటు మ్యాన్‌ఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని, ఈ కంపెనీల వలన యువత ఎడ్యుకేషన్ అర్హతను బట్టి అనేక ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కౌన్సిల్ ముఖ్య ఉద్దేశ్యం పరిశ్రమలలో పనిచేసే మహిళల భద్రత, రవాణా, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రీస్ సెక్యూరిటి, సైబర్ నేరాలు తదితర సమస్యల నివారణకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రతీ నెలా ఒక్కొక్క ఇండస్ట్రియల్ ఏరియాలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, సమాజ అభివృద్ధికి దోహదపడే ఇతర అంశాల గురించి కూలంకషంగా చర్చించుకోవడం, ఇండస్ట్రియల్ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ లో 3 (వర్టికల్స్) విభాగాలు 1)ఉమెన్స్ ఫోరం, 2)ట్రాఫిక్ ఫోరం 3) సెక్యూరిటీ ఫోరం. ఉంటాయని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు, ప్రశాంత్ కుమార్ జనరల్ మేనేజర్ ఇండస్ట్రియల్, ప్రవీణ్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇండస్ట్రియల్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్, పటాన్ చెరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, పటాన్ చెరు సిఐలు ప్రవీణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గంగాధర్, నాగరాజు, సుధీర్ కుమార్, శ్రవణ్ జిల్లా పోలీసు అధికారులు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- రూ.50 లక్షల సొంత నిధులతో ధ్యాన మందిరం



నవతెలంగాణ-పటాన్‌చెరు

మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ సిద్ధి గణపతి దేవాలయం ఆవరణలో రూ.50 లక్షల సొంత నిధులతో ధ్యాన మందిరాన్ని నిర్మించినట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రుద్రారం శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నూతన దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మించి ప్రతి ఒక్కరిలో పరమత సహనాన్ని పెంపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్‌రెడ్డి, నాయకులు వెంకటిరెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యుడు బి.నారాయణ ముదిరాజ్



నవతెలంగాణ-జోగిపేట

రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యుడు బి.నారాయణ ముదిరాజ్ సీఎం రేవంత రెడ్డికి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులను పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా కేటాయించలేదన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. ముదిరాజులను బీసీ డీ నుంచి ఏలోకి మారుస్తూ జీవో జారీ చేయగా.. కొంతమంది అడ్డుకోవడంతో కోర్టు పరిధిలోకి వెళ్లిందన్నారు. ముదిరాజుల కోసం ఆనాడు కాంగ్రెస్ పార్టీ గుర్తించిందని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ముదిరాజులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విశ్వాసంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్పొరేషన్ ఏర్పడుతో ముదిరాజ్ కులస్తుల జీవితాలు మార్పు చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

వాడీవేడీగా సర్వసభ్య సమావేశం

- పీఆర్ ఏఈ మధుకర్‌కి షోకాజ్ నోటీస్



నవతెలంగాణ-మునిపల్లి

ఎంపీపీ సమావేశ మందిరంలో శైలజ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడీగా సాగింది. ఉదయం 10.30గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం 12 గంటలకు మొదలై మధ్యాహ్నం ఒకటి లోపే ముగిసింది. కాగా సమావేశానికి డుమ్మా కొట్టిన పీఆర్ఏఈ మధుకర్, ఆయా శాఖల అధికారులతో మాటాడేందుకు 30 నిమిషాలు పోగా.. మిగిలిన 30 నిమిషాల్లో ఆయా సమస్యలపై చర్చించారు.

సమావేశంలో ముందుగా ఆరోగ్యశాఖ పశు సంరక్షణ వ్యవసాయ శాఖల అధికారులు ఎజెండాలోని అంశాలను చదివి వినిపించారు. మరోపక్క గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రారంభిస్తే ప్రజాప్రతినిధులైన తమకు పీఆర్ ఏఈ మధుకర్ సమాచారం అందించడం లేదని.. ప్రోటోకాల్ పాటించడం లేదని జెడ్పీటీసీ పైతర మీనాక్షి, ఎంపీపీ శైలజ, బీఆర్ఎస్ ఎంపీటీసీ సభ్యులు రాజశేఖర్, రేణుక, స్వప్న, లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు సల్లావుద్దీన్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఈ మధుకర్ వచ్చేంతవరకు సమావేశం నిర్వహించొద్దని నిరసన తెలిపారు. దాంతో ఎంపీడీవో స్పందిస్తూ పీఆర్ ఏఈకి ఫోన్ చేస్తే తనకు ఆరోగ్యం బాగాలేదని సమాధానం ఇచ్చారని సభ్యులకు వివరించగా.. సభ్యులు నిరాకరించి నిరసన తెలిపారు. ఎంపీడీవో కలుగజేసుకొని పీఆర్ ఏఈ మధుకర్ జనరల్ బాడీకి రాలేదని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా.. షోకాజ్ నోటీసులు జారీ చేయమని ఎంపీడీవోను ఆదేశించారు. ఏది ఏమైనప్పటికీ ప్రజా సమస్యలపై చర్చించకుండానే గంటలోపే సమావేశం ముగియడం పట్ల పలువురు మండిపడుతున్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అభినందన రావు ఆయా శాఖల అధికారులు సంతోష్ కుమార్, శివకుమార్, దశరథ్, అంగాద్, కుమార్, శైలజ, ఎంపీటీసీలు పాండు విజయ,శివలీల, రాధా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

సంబురంలా నీలం మధు జన్మదిన వేడుకలు






నవతెలంగాణ-పటాన్‌చెరు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య సంబురంలా జరిగాయి. తన అభిమానులు చూపిన ప్రేమ వర్షంలో నీలం మధు ముదిరాజ్ తడిసి ముద్దాయ్యారు. పటాన్‌చెరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నీలం మధు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయంలో ఆయన అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిట్కుల్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తన తల్లి తండ్రులు కీ.శే నీలం రాధమ్మ- నిర్మల్ సమాధుల వద్ద నివాళులు అర్పించి ఆశీస్సులు తీసుకున్నారు. తదనంతరం వేదిక మీదకు చేరుకుని తరలివచ్చిన అభిమానుల హర్షధ్వానాల నడుమ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు, కర్దనూర్ గ్రామానికి చెందిన చెందిన ఇద్దరు వికలాంగులకు ఎన్ఎంఆర్ యువసేన తరపున నాలుగు చక్రాల ఎలక్ట్రికల్ స్కూటీలను నీలం మధు చేతుల మీదుగా అందచేశారు. ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయ ప్రాంగణంతో పాటు పలు చోట్ల రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్త దానం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలనకు మద్దతుగా.. తాము తమ కుటుంబ సభ్యులతో పాటు ఒక్కొక్కరం ఐదు కుటుంబాలతో వచ్చే లోకసభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయిస్తామని ప్రమాణం చేసి సంతకం చేశారు. పార్లమెంట్ ఎన్నికల వరకు అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తెలంగాణలోని 17 లోకసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించే దిశగా అడుగులు వేస్తామని నీలం మధు అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తెలిపారు. కాగా తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడంతోపాటు.. పలు సేవా కార్యక్రమాలను చేపట్టిన ప్రతీ ఒక్కరికీ నీలం మధు కృతజ్ఞతలు తెలిపారు.

జహీరాబాద్ రైల్వే స్టేషనలో..
పనులు పరిశీలించిన సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్

- వినతిపత్రాన్ని అందించిన రైల్వే బోర్డు సభ్యులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సౌత్ సెంట్రల్ జోన్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ గురువారం పరిశీలించారు. పరిశీలనకు వచ్చిన ఆయనకు రైల్వేబోర్డు సభ్యులు షేక్ ఫరీద్.. పలు విజ్ఞప్తులతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అందులో ముఖ్యంగా జహీరాబాద్ నుంచి చాలామంది ప్రజలు వ్యాపారం, వ్యక్తిగత ప్రయోజనాల నిమిత్తం తరచుగా ముంబైకి వెళ్తుంటారని.. బీదర్-ముంబై రైలు నెం.1106 జహీరాబాద్ నుంచి ప్రారంభమైతే.. అది జహీరాబాద్ పరిధిలోని ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అలాగే రైల్వే శాఖకు ఆదాయాన్ని కూడా పెంచుతుందన్నారు. రైలు నెం.07609/07610 పూర్ణ తిరుపతిని ఎక్స్‌ప్రెస్‌ని జహీరాబాద్‌లో ఆపాలని, జహీరాబాద్ నుంచి చాలామంది ప్రజలు తిరుపతికు వెళ్తుంటారన్నారు. రైలు నెం.07609/07610 - పూర్ణ తిరుపతి జహీరాబాద్ రైల్వే స్టేషన్‌ను దాటుతుంది.. కావున, వీలైనంత త్వరగా జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు నెం.07609/07610 నిలుపుదలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. కోహీర్ పట్టణం సమీపంలోని ఎల్‌సీ నెం.24 వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశామన్నారు. కోహీర్ రైల్వే స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలన్నారు. జహీరాబాద్ నుంచి రైలు నం.77655 (డెమో) బీదర్ కల్బుర్గిని ప్రారంభించాలని, రైలు నెం.77655 (డెమో) బీదర్ నుంచి కల్బుర్గికి ఉందని తెలిపారు. వికారాబాద్ - లాతూర్ రోడ్డు/పర్లి వైజనాథ్ లైన్‌ను డబ్లింగ్ చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కాగా ఈ విజ్ఞప్తులకు రైల్వే జీఎం సానుకూలంగా స్పందించారని ఫరీద్ తెలిపారు.

ఎంపీ అభ్యర్థిపై బీఆర్ఎస్‌లో అసంతృప్తి సెగలు

- కటౌట్ల ఏర్పాటుతో పలువురి నిరసన..



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా స్థానికేతరుడైన గాలి అనిల్‌కుమార్ పేరును పార్టీ అధిష్టానం ప్రతిపాదించడంతో జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని పార్టీ కార్యకర్తల్లో అసంతృప్తి సెగలు ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ అభ్యర్థి కనీసం ముఖ్య నాయకులతో సమావేశం కూడా నిర్వహించకుండా.. పరిచయ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయకుండా పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అక్కడక్కడ కొంతమందికి ప్రాధాన్యత ఇస్తూ కటౌట్లను ఏర్పాటు చేయడం పట్ల కార్యకర్తల్లో తీవ్ర నిరసన మొదలైంది. ఇప్పటికే నిజామాబాద్, జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లోని పలువురు నాయకులు పార్లమెంటుకు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారి ప్రతిపాదనను పక్కనపెట్టి ఏకపక్షంగా స్థానికేతరుడైన గాలి అనిల్ కుమార్ పేరును ప్రతిపాదించారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ముఖ్య నాయకుల, రాష్ట్ర స్థాయి పదవులు చేసిన నాయకుల ఫోటోలు వేయకుండా కేవలం ప్రజా ఆదరణ లేని పలువురి ఫోటోలతో కటౌట్లను ఏర్పాటు చేశారంటూ కొందరు మండిపడుతున్నారు. పార్లమెంటు పరిధిలో మెజారిటీ ఓట్లు ఉన్న వారు, రాష్ట్రస్థాయిలో వివిధ చైర్మెన్ పదవులను సైతం చేసిన విషయం తెలిసిందే. అలాంటి వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా గాలి అనిల్ కుమార్ అనుచరులు ఏకపక్షంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో ఆయా నియోజకవర్గాలలో కార్యకర్తలు సోషల్ మీడియాలో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలించి నాయకులు అందర్నీ సమన్వయ పరిచి అభ్యర్థుల గెలుపుకు కృషి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కార్యకర్తలు కోరుతున్నారు.

చిన్న చిట్కాలతో పండ్ల తోటల్లో అధిక దిగబడి



నవతెలంగాణ-జహీరాబాద్

పండ్ల తోటలు, కూరగాయల తోటల పెంపకంలో చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే అధిక ఉత్పత్తి సాధ్యమని ఏరువాక శాస్త్రవేత్త సరిత అన్నారు. జహీరాబాద్ మండలంలోని రంజోల్‌లో పుచ్చపంట సాగుపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ముందుగా ఏరువాక కేంద్రం ద్వారా ఇవ్వబడిన పుచ్చ రకం అర్కాశామ పంటను పరిశీలించారు. అదేవిధంగా రైతులు ఈ పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ అర్కాశామ రకం ఐఏఎస్ బెంగళూరు వారితో రూపొందించబడిందన్నారు. ఈ రకం విత్తన ధర తక్కువగా ఉండడంతో పాటు ఐస్ బాక్స్ రకంతో సమానంగా దిగుబడి వస్తుందన్నారు. అదేవిధంగా చెక్కర శాతం 12 నుంచి 15 వరకు కలిగి ఉంటుందన్నారు. ఎరుపు రంగు కలిగి ఉండడం దీని ప్రత్యేకత అన్నారు. రంన్జోల్ టమాటో రకం, అర్క అన్ని రకాల మచ్చ తెగులను తట్టుకుంటూ అధిక దిగుబడిని ఇస్తాయన్నారు. పుచ్చకాయ, టమాటా, ఎర్ర బెండకాయ విత్తనాలను ప్రయోగాత్మకంగా పరిశోధన నిమిత్తం ఎంపిక చేయబడిన రైతులకు అందించి సాగు చేయించినట్టు చెప్పారు. ఈ పరిశీలన అనంతరం మిగతా రైతులకు కూడా విత్తనాలు అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, ఏరువాక కేంద్రం యంగ్ ప్రొఫెషనల్ శిక్షణ విద్యార్థి రాజశేఖర్, ప్రదర్శన క్షేత్రాల నిర్వాహకులు చెవుల శ్రీనివాసరెడ్డి ,గంజాయి మోహన్, సంజీవ్ కుమార్, సంపత్, నాగేశ్వర్ రెడ్డి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో తాగునీటి కటకట

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు
- వెంటనే తాగునీటి సౌకర్యం కల్పించాలి
- సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటి కటకట వేధిస్తోందని.. నీరు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. వెంటనే ప్రభుత్వాస్పత్రిలో మంచి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఏడాది కాలం నుంచి తాగడానికి మంచి నీరు దొరకడం లేదన్నారు. దాంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోగులే ఇంటి నుంచి 20 రూపాయల లీటర్ డబ్బా తెచ్చుకొని ఆస్పత్రి పక్కకు ఉన్న వాటర్ ప్లాంట్ దగ్గరికి వెళ్లి నీళ్ల తెచ్చుకుంటున్నారన్నారు. డబ్బులు పెట్టుకొని నీళ్ల కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి రావడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాసుపత్రికి బడుగు బలహీన వర్గ ప్రజలే ఎక్కువమంది వస్తారని.. కనీస సౌకర్యాలు లేకపోవడంతో వారు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రం అయ్యాయి కాబట్టి ఆసుపత్రిలో వెంటనే తాగునీటి సౌక ర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
3
మెదక్
శుక్రవారం | 15 మార్చి 2024 | www.navatelangana.com

పల్లెలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్, ఆరేపల్లి, టెంకటి, బుజరంపల్లీ, గ్రామాల్లో ఎస్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సిసి రోడ్లను పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలను కోటీశ్వరులను చేయాలని డాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు తీసుకెళ్తానని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నత దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్, నాయకులు నారా గౌడ్, అలుగుల సత్యనారాయణ, విట్టల్, దేవేందర్ ,రాజేందర్ గౌడ్, సంతోష్, సంగమేశ్వర్, యాదగిరి శ్రీనివాస్, జైపాల్ గౌడ్, మహేష్ గౌడ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని కళాశాల సిబ్బంది తెలిపారు. కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 93, ద్వితీయ సంవత్సరంలో 75 విద్యార్థులు విద్యను అభ్యసించి పరీక్షలు రాశారు. గురువారం చివరి పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రాన్ని బోర్డ్ అబ్జర్వర్స్, డెక్ సభ్యులు శశిధర్, అశోక్ ఫ్లయింగ్ స్క్వాడ్‌లు సందర్శించారని సీఎస్ నరసింహులు, డిపార్మెంటల్ అధికారి లక్ష్మణ్‌లు తెలిపారు. ఏడాది కాలం కష్టపడి చదివిన చదువులకు నేడు చివరి పరీక్ష కావడంతో విద్యార్థుల కళ్లలో ఒక విధమైన సంతోషం కనబడింది. గత రెండు నెలలుగా రేయింబవళ్ళు కష్టపడి చదివామని, పరీక్షలు మంచిగా జరిగాయని, మంచి మార్కులు సాధిస్తామన్న ధీమాతో విద్యార్థులు కేరింతలు కొడుతూ ఇళ్లకు బయలుదేరారు.

బీఆర్ఎస్ కార్యకర్త భౌతికాయాన్ని నివాళులులు

- ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-టేక్మాల్

కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటామని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాల్వంచ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త మినుపూరి నారాయణ మృతి చెందాడని తెలుసుకొని ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్య పడవద్దని వారికి భరోసాని ఇచ్చారు. పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని అవసరం వస్తే తనను ఫోన్ చేసి కలవాలని చెప్పారు. మినుపూరి నారాయణ బీఆర్ఎస్ పార్టీలో గ్రామస్థాయిలో క్రియాశీలక సభ్యునిగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత సర్పంచ్ శివకుమార్‌కు అండదండలుగా ఉండేవాడన్నారు. ఈయన వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, పిఎసిఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మహేందర్, మాజీ సర్పంచ్ శివకుమార్ రిటైర్డ్ టీచర్ రాందాస్ తదితరులు ఉన్నారు

టేక్మాల్ నూతన ఎసైగా మురళి



నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా మురళి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రమేష్‌కు సిఐ ప్రమోషన్‌గా వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఎస్సై మురళి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యక్రమాల, అక్రమ మద్యంపై దృష్టి సాధిస్తామన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-టేక్మాల్

మండలంలోని కాద్లూర్ గ్రామంలో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని, గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజర్, దుర్గయ్య, శ్రీరాములు, పాపయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు



నవతెలంగాణ-టేక్మాల్

మండలంలోని బొడ్మాట్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయులు పిచ్చయ్య మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు జీవితంలో తొలి మెట్టు అని క్రమశిక్షణతో విద్యా విలువలను, మెలకువలను ఉపాధ్యాయుల నుంచి నేర్చుకోవాలని, పది పాయింట్లతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. లక్ష్య సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివశంకర్, ఇందిర, అర్చన, రాణి రాధిక తదితరులు ఉన్నారు.

ఐ మాక్స్ లైట్స్‌ను ప్రారంభించిన తహసీల్దార్

నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రమైన టేక్మాల్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహసీల్దార్ క్రిష్ణ గురువారం ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. రాత్రి సమయంలో అంధకారం ఈ లైట్ల ద్వారా వెళ్ళిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయి శ్రీకాంత్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- నోడల్ అధికారులు వెంకటేశం రాజేశ్వర్



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల నోడల్ అధికారులు వెంకటేశం రాజేశ్వర్లు అన్నారు. గురువారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది సుధీర్ దయానంద్ హనుమాన్లు సుభాష్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వర్గీయ మాజీ ఉపాధ్యాయుడు మానేయ జ్ఞాపకార్థం మానేయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానేయ కుమారుడు చార్ల మణిదీప్ చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా చార్ల మణిదీప్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి రెడ్డిపల్లి పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ ,రెడ్డి పల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నది. గురువారం లోక కళ్యాణార్థం పెద్దమ్మ తల్లి పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం వేదమంత్రాల నడుమ, ముత్యాల పందిరిలో వైదిక నిర్వాహకులు విద్యాధర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దమ్మ తల్లికి భక్తులు ఓడి బియ్యం కానుకలు సమర్పించుకున్నారు. అదేవిధంగా శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాలు, శనివారం రోజున బండ్ల ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని కావున ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం అన్నప్రసాద దాత ఎర్రం శ్రావణ్ కుమార్ (బాబి) చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొండ్ల సత్యనారాయణ, కోశాధికారిలు వట్టేపు కిష్టయ్య, యాదగిరి ముదిరాజ్ సంఘం సభ్యులు బోనాల శ్రీనివాస్, రాములు, గడ్డమీది నరసింహులు, కుస్తీ స్వామి, జట్టి చంద్రం, గుర్రాల స్వామి, ఆంజనేయులు, రాజు, శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు మల్లేశం, ఉపాధ్యక్షులు రాజు, మహేష్, ప్రధాన కార్యదర్శి రాజేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కంకర రోడ్డు ప్రయాణంతో కటకట

- నస్కల్ రోడ్డుకు బిటి రోడ్డు వేసేది ఎప్పుడు?
- కాంట్రాక్టర్ మాజీ సీఎం బంధువు కావడం వల్లే పనులు ఆలస్యం
- నిత్యం రోడ్డు ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు





నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రం నుంచి నస్కల్, రాంపూర్, నందగోకుల్, చల్మెడ, గ్రామాల మీదుగా బీటీ రోడ్డు వేయాలని గత రాష్ట్ర ప్రభుత్వం రూ.65 కోట్లను మంజూరు చేసిన విషయం తెలిసిందే. కానీ నేటికీ పనులు నత్తనడకన సాగుతున్నాయని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడం లేదనే చందంగా వ్యవహారం తయారైందని పలువురు ఆరోపిస్తున్నారు. నాలుగు గ్రామాల ప్రజలు నిత్యం మండల కేంద్రానికి వ్యాపార నిమిత్తం, ఆస్పత్రులలో చూపించుకోవడం కోసం, తహశీల్దార్ కార్యాలయాల పని మీద వస్తూ ఉంటారు. దాదాపు 8 నెలల నుంచి కంకర రోడ్డుపైనే ప్రయాణం చేయాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కంకర రోడ్డు వెంబడి ప్రయాణం చేయాలంటే ప్రజలు వాహనదారులు జంకుతున్నారు. రోడ్డు వెంబడి ప్రయాణం చేసేటప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరిగినా దానికి పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ వహించాల్సి ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన గ్రామాల ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయం అధికారులకు తెలిసినా అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బంధువు అవడం వల్లనే రోడ్డు పనులు ఆలస్యంగా చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నస్కల్ కంకర రోడ్డును బీటీ రోడ్డు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్ బీట్‌లో కమిషన్ ఏజెంట్ల దోపిడీ

- ఐదు కిలోల కూరగాయలతో పాటు కమిషన్
- బీట్ ఏజెంట్ నిర్వాకంతో నష్టపోతున్నామన్న రైతులు
- ఈవోకు వినతి పత్రం అందజేత





నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న మార్కెట్‌లో రోజువారీగా కూరగాయల బీట్ జరుగుతుంది. కష్టపడి తీసుకువచ్చిన కూరగాయ పంటలు మార్కెట్ బీట్లో బాక్సుల నుంచి ఐదు కిలోల కూరగాయలు, అలాగే రూ.100కు రూ.10ల కమిషన్‌ను అడ్డగోలుగా తీసుకొని రైతులను నష్టపరుస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పండించిన రైతులకు ఏమి మిగులు ఉండటం లేదని చేగుంట, నార్సింగి మండలాల రైతులు బోయిని నాగభూషణం, బాలకృష్ణ, రాములు, రాజయ్య, గొడుగుపల్లి రైతు రుక్కాల బాల్రెడ్డి, ఆంజనేయులు, బాబు, పోచయ్య, వివిధ గ్రామాల రైతులు బోరున విలపిస్తూ గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శికి తమ గోడును వెళ్లబోసుకున్నారు. మార్కెట్‌లో గుత్తేదారులు చేస్తున్న దోపిడిని అరికట్టాలని రైతులందరూ కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రైతు బోయిని భూషణం విలేకరులతో మాట్లాడుతూ అసలే కరెంటు కోతలు, భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతున్నాయన్నారు. తాము పండించి తెచ్చిన కూరగాయ పంటలకు ఏమాత్రం గిట్టుబాటు ధర లేదని, తెచ్చిన కూరగాయల బాక్సులలో నుంచి గుత్తేదారులు సుమారు 5 కిలోల వరకు కూరగాయలు తీసేసి బయట అమ్ముకోవడంతోపాటు, వారి గ్రామాలలో కూరగాయల దుకాణం కూడా పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు న్యాయం చేయాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. బాక్సులలో నుంచి కూరగాయలు తీస్తే కమిషన్ పట్టుకోవద్దని, కమిషన్ తీసుకుంటే బాక్సులలో నుంచి కూరగాయలు తీయవద్దని తెలిపారు. కూరగాయలు అమ్ముతున్న దుకాణదారులకు, చేగుంటలో ప్రతి పండ్ల దుకాణాలు, పూల దుకాణాలు, శుక్రవారం జరిగే సంతలో అమ్మే దుకాణదారుల వద్ద తై బజార్ వసూలు చేస్తారు కానీ వారికి మాత్రం రసీదు ఇవ్వరన్నారు. దయచేసి ఇటువంటి దోపిడిని అరికట్టి గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చేలా చూడాలన్నారు.

మార్కెట్‌లో మూత్రశాలలు ఏర్పాటు చేయాలి

అలాగే చేగుంటలో మూత్రశాలలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శుక్రవారం జరిగే సంతలో అనేక గ్రామాల నుంచి ప్రజలు వచ్చి కూరగాయలు కొనుక్కుపోతారని, మూత్రశాలలు ఏర్పాటు చేసి స్వచ్ఛ చేగుంటగా తీర్చిదిద్దాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ప్రభాకర్ రెడ్డి, ఎం ఆశయం, బోయిన భూషణం, బోయిని బాలకృష్ణ, రుక్కాల బాల్రెడ్డి, సిహెచ్ రాములు, రాజయ్య, ఆంజనేయులు, బాబు, ఎం. పోచయ్య, సిహెచ్ రాములు, భూపాల్, నర్సింలు, దేవేందర్, సి.హెచ్ స్వామి, రాజు,రాములు, నాగరాజు, ఉప్పరి సత్తయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గం

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం



నవతెలంగాణ-మెదక్

మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం పేర్కొన్నారు. గురువారం కారల్ మార్క్స్ 141వ వర్ధంతిని పురస్కరించుకొని మెదక్ కేవల్ కిషన్ భవన్లో కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారల్ మార్క్స్ చనిపోయి 141 సంవత్సరాలు అయినప్పటికీ ఆయన రాసిన సిద్ధాంతం ప్రజల్లో పేరుకు పోయిందన్నారు. ప్రపంచంలో దోపిడీ సిద్ధాంతాన్ని కనుక్కొని ప్రజలు ఏ రకంగా దోపిడీకి గురవుతున్నారని గుర్తించిన గొప్ప సిద్ధాంత కర్త కారల్ మార్క్స్ అని తెలియజేశారు. ప్రపంచంలో అనేక సంక్షోభాలు వచ్చినప్పుడు ముఖ్యంగా ఆర్థిక సంక్షోభాలు వచ్చినప్పుడు సరైన మార్గం చూపెట్టింది కారల్ మార్క్స్ అని. అందుకే కారల్ మార్క్స్ సిద్ధాంతాన్ని నేటికి ప్రజలు అనుసరిస్తున్నారన్నారు. పెట్టుబడుదారి దేశాలు, పెట్టుబడిదారి మేధావులు సైతం పెట్టుబడి సిద్ధాంతాన్ని చదివేటటువంటి పరిస్థితి కొనసాగుతుందన్నారు. 150 సంవత్సరాల క్రితం రాసిన పెట్టుబడి గ్రంథంగానీ, కమ్యూనిస్టు ప్రణాళికగాని నేటి సమాజానికి ఇంకా అతుక్కుపోయినట్టుగా పని చేసే పరిస్థితి ఉందన్నారు. కారల్ మార్క్స్‌కు నివాళి అర్పించడమంటే ఆయన రాసిన సిద్ధాంత ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం సోషలిజం స్థాపించడం కోసం పోరాటం చేయడమే నిజమైన నివాళి అని సిపిఎం పార్టీ భావిస్తుందన్నారు. కారల్ మార్క్స్ ఆశయాన్ని ముందుకు తీసుకోవడం కోసం సీపీఐ(ఎం) పార్టీ అనేక విధాలలో కృషి చేస్తుందన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించడంలో భాగంగానే మెదక్‌లో కేవల్ కిషన్ భవనాన్ని నిర్మించి సామాజిక ఉద్యమాలకు కేంద్రంగా ఉంచిందన్నారు. కారల్ మార్క్స్ కేవలం దోపిడీ రహిత సిద్ధాంతమే కాదు, ఈ ప్రపంచంలో భౌతిక దృక్పథాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు హత్తుకునేటట్టు రాసిన గొప్ప సిద్ధాంతకర్త అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. బసవరాజు, కె. మల్లేశం, కె. నర్సమ్మ, నాయకులు కమల, సత్యం, రాణి, పాల్గొన్నారు.

వినియోగదారుల చేతిలో బ్రహ్మాస్త్రం హక్కుల పరిరక్షణ చట్టం

- శంకర్ లాల్ చౌరాసియ



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రస్తుత డిజిటల్ సమాజంలో వినియోగదారులు ఎన్నో మోసాలకు గురవుతున్నారు. ఉత్పత్తిదారుడు అమ్మకందారుడు ఎక్కడా కనిపించని నేటి యుగంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం మేలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియ అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం విద్యార్థులకు సదస్సును నిర్వహించినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియ అతిథిగా విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు హక్కుల పరిరక్షణ చట్టం వజ్రాయుధలాంటిదన్నారు. ఆన్‌లైన్ మార్కెట్ యుగంలో కొనుగోలుదారుడు కనిపించకుండా వినియోగదారుడు నేరుగా వస్తువును కొని ఉపయోగించుకునే పరిస్థితులు ఉన్న నేటి కాలంలో వినియోగదారులు మోసాలకు గురయ్యే అవకాశం ఉంటుందని జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. వస్తువులు నాణ్యత ప్రమాణాలు లేకపోయినా మరే విధమైన మోసాలు జరిగిన నేరుగా అడిగే పరిస్థితులు లేవు. ఈ పరిస్థితులలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ద్వారా రక్షణ పొందవచ్చన్నారు. ఇటువంటి లావాదేవీలలో రక్షణ పొందవలెనన్న ఈ చట్టం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం సమన్వయకర్త డాకూరి వెంకటేశం మాట్లాడుతూ కొనుగోలు చేసిన వస్తువులు, సేవల గురించి ప్రశ్నించడానికి జాగ్రత్తగా ఉండడం, అవగాహన కలిగి ఉండడం, మోసపూరిత ప్రకటనలకు, ఉత్పత్తుల గురించి తప్పుడు సమాచారం, సేవలకు ప్రలోభ పడకుండా వస్తువు ఉపయోగం, సేవలు, గ్యారెంటీ, వారంటీలను క్షుణ్ణంగా పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన వస్తువుల నాణ్యతలో ఏవైనా లోపాలున్నట్టు అనిపించిన ప్రశ్నించడం ఒక సామాజిక బాధ్యత అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఆకుల సుధాకర్, వాణిజ్యశాస్త్రం శాఖాధిపతి డాక్టర్ శరత్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ తిరుమల్ రెడ్డి, హరిత, నిదర్శిని, రఫీక్, చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో యశ్వంతరావుపేట్, హస్తాలపూర్ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి సుధాకర్ గౌడ్‌లు ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. మానేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కిరాణం షాపులో నాణ్యమైన మన్నికైన శ్రేష్టమైన వస్తువులను విక్రయించి ప్రజల మన్ననలు పొందాలని దుకాణ యజమానికి సూచించారు. సిసి రోడ్ల నిర్మాణ పనులలో పటిష్టంగా పది కాలాలపాటు మన్నికగా భావితరాలకు ఆదర్శంగా ఉండే విధంగా సిసిరోల నిర్మాణ పనులు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి శ్రీనివాస్ నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన డిఈఓ



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని నిజాంపేట్, కల్వకుంట, నార్లాపూర్, రాంపూర్, చల్మెడ పాఠశాలలను గురువారం డీఈఓ సందర్శించారు. ముఖ్యంగా 10 వ తరగతి విద్యార్థులకు పలు విద్యా సంబంధిత సూచనలు చేశారు. చల్మెడ ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. 10వ తరగతిలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించినడా నికి ఎక్కువగా కృషిచేయాలన్నారు.. విద్యార్థులందరూ కష్టపడి చదివి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణతులయ్యేలా కృషి చేయాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వీ .సుదర్శన్ మూర్తి, మండల్ నోడల్ అధికారి, ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు వేణు, ఉమ్లా, రామ్ మోహన్, గోపాల్, శరత్ చంద్ర, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ సంతాప సభ




నవతెలంగాణ-నార్సింగి

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ గత వారం గుండె పోటుతో మరణించారు. ఆయన జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. సంతాప సభలో పాల్గొన్న జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, ఎంపిపి చిందం సబిత రవీందర్, వైస్ ఎంపిపి సుజాత శంకర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు తదితరులు శంకర్ గౌడ్‌తో ఉన్న తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శంకర్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో కూడా చురుగ్గా పాల్గొన్నారని, నాటి నుంచి మండలం లో బీఆర్ఎస్‌ను పటిష్టం చేసేందుకు కృషి చేశారని కొనియాడారు. మృదు స్వభావి అని, మంచి దేహ దారుఢ్యం ఉన్నా, మాటలో మాత్రం మెత కదనం ఉండేదన్నారు. రైతుల సంక్షేమానికి ఆయన చేసిన కృషి మరిచి పోలేమన్నారు. శంకర్ గౌడ్ కుటుంబానికి తామంతా తోడుగా ఉంటానమనిఆనరు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, ఎంపీపీ చిందం సబిత రవీందర్, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పీఏసీఎస్ ఇంచార్జి చైర్మన్ తూముల శశిధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ఏ.ఈ.ఓ విజృంభణ, మాజీ చైర్మన్ నరసింహ చారి, శ్రీపతి రావు, కాస్లాపూర్ యాదగిరి యాదవ్, ప్రభాకర్, పీఏసీఎస్ సిబ్బంది దండెం నర్సింలు, స్వప్న, స్వామి, నరేష్, శ్యామల, డైరెక్టర్లు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



నవతెలంగాణ-కౌడిపల్లి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎస్ఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కౌడిపల్లిలో ముదిరాజ్ సంఘం నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో నీలం మధు భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాం శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎంఆర్ వ్యవస్థాపకులు నీలం మధు ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాలలో నిలిచిన గొప్ప ప్రజా నాయకుడని కొనియాడారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నీలం మధు మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని, మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే బీసీ బిడ్డగా ప్రజల మన్ననలు పొందిన నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి టికెట్ ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అభిమానులు కలిగి ఉన్న నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేశం, తాటి ఆంజనేయులు, నర్సింలు, కొట్టాల మాజీ సర్పంచ్ నరహరి, సందీప్ కుమార్, పామ్ ప్రసాద్, పెరుమండ్ల కాడి రామకృష్ణ,, నాయిని కృష్ణ గౌడ్, పామ్ లక్ష్మీనారాయణ, ఫామ్ రాజశేఖర్ , పామ్ మల్లేశం, ప్రశాంత్, లచ్చపతి భారీగా తరలివచ్చిన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. శివంపేటకు చెందిన పెద్ద గోని నాగేందర్ అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆయనకు అత్యవసర చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసిని గురువారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నాగేందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, వెల్దుర్తి ఎంపీపీ నరేందర్ రెడ్డి, నాయకులు గణేష్, నాగభూషణం, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
శుక్రవారం | 15 మార్చి 2024 | www.navatelangana.com

నేటి నుండి భగత్ సింగ్ వర్ధంతి సభలు



నవతెలంగాణ-సిద్దిపేట

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 15 నుండి 31 వరకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి సభలను నిర్వహించబోతున్నట్టు పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కె.యస్ అనిల్ , పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.విద్యానాథ్ తెలిపారు. గురువారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎదుట సంబంధిత గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ కొంపెల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రోద్యమంలో భగత్ సింగ్ రాజీలేని పోరాటాలు నిర్వహించాడని కొనియాడారు. మార్చి 23న సిద్దిపేటలో మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ప్రణయ్, హిమవంత్, కాలేజీ కమిటీ కార్యదర్శి గ్యార గణేష్, పీవైఎల్ నాయకులు కూస రమేష్, వెంకటేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు ప్రభుత్వం అండ



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులవృత్తులకు ప్రభుత్వం అండగా నిలవాలన్న సంకల్పంతో 16 కులాలకు కార్పొరేషన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రులు ఏర్పాటు చేయడం చరిత్రత్మక నిర్ణయమని గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలం కొడకల్లా గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం అందించే కోణంలో ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఈ కార్పొరేషన్ల ద్వారా అన్ని కులాలకు ఒక చేయూత దొరకడంతో పాటు, కనుమరుగవుతున్న కులవృత్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలను 100 రోజులలో అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు.

ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు ప్రకటనపై హర్షం

- సీఎం,మంత్రి,ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వం ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు ప్రకటనపై మండల ముదిరాజ్ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ముదిరాజ్ సంఘ మండలాధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చిత్ర పటాలకు ముదిరాజ్ కులసంఘ నాయకులు పాలాభిషేకం చేశారు.మండలంలోని అయా గ్రామాల ముదిరాజ్ కులస్తులు హజరయ్యారు.

గ్రామపంచాయతీ కార్మికుడు మృతి

- మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించిన పంచాయతీ కార్యదర్శి



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి, గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న బచ్చుల రాజయ్య, అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, పరామర్శించి దహన సంస్కారాల కోసం గ్రామపంచాయతీ తరఫున రాజయ్య భార్య బచ్చుల ప్రమీలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజయ్య 20 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికునిగా సేవలు అందించాడని అతని సేవలు మరువలేనియని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సావిత్రి పూలే, మల్లు స్వరాజ్యంలను ఆదర్శంగా తీసుకోవాలి

- టీఎస్ యుటీఎఫ్ నాయకులు



నవతెలంగాణ -గజ్వేల్

మహిళలు ఒకరినొకరు ఐక్యంగా ఉంటూ సావిత్రి బాయ్ పూలే, మల్లు స్వరాజ్యం లాంటి మహిళలను స్ఫూర్తిగా తీసుకోవాలని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం ప్రభావతి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో బాలికల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలు ముందు ఉండాలన్నారు. మహిళా రక్షణ చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకొని హక్కుల కోసం పోరాడాలని, సాటి మహిళలకు అన్యాయం జరిగితే సానుభూతి చూపులంతో కాకుండా అన్యాయాన్ని ఎదిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ నాయకులు నిర్మల, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సీ ఐ టీ యూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్, టీఎస్ యుటీఎఫ్ నాయకులు వెంకట కిరణ్, మహేశ్వరి, లక్ష్మి, జ్యోతి, శేఖర్, అఖిల, శ్రేయ తదితరులు పాల్గొన్నారు.

మండలానికి రూ.16.5 లక్షలు మంజూరు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తన నిధుల నుండి రూ.16.5 లక్షలు మంజూరు చేసినట్టు బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండలంలోని అయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎంపీ బండి సంజయ్ నిధులు కేటాయించడంపై మండలాధ్యక్షుడు కొలిపాక రాజు,పలువురు బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు ముస్కే మహేందర్,సంగ రవి,బండిపెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థి బ్రైట్ డెంటల్ క్లినిక్ చాట్లపల్లి శేఖర్ పరీక్ష ప్యాడ్లను గురువారం అందజేశారు. విద్యార్థులు బాగాచదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు శంకర్‌రెడ్డి, ఉపాద్యాయులు సిహెచ్.నర్సింగారావు, టి.రవీందర్‌రావు, వి.రమా కాంతరావు, డి.విశ్వేశ్వర్, ఎం.డి.షాబీద్దీన్, మల్లేశం, ప్రశాంతి, అంజలి, తదితరులున్నారు.

30 వేల ఎకరాలు ఎండుతున్నాయి... నీళ్లు ఎప్పుడు అందిస్తారు..?

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

"నియోజకవర్గ పరిధిలోని కాలువలు ఎండిపోయి పంటలకు నీరు అందట్లేదు.దుబ్బాక మండల పరిధిలోని 8 గ్రామాల్లో 30 చెరువులు ఉన్నాయి.వాటి పరిధిలో ఉన్న 30 వేల ఎకరాల పంటలు నీళ్ల లేక ఎండిపోతున్నాయి.వీటికి నీటిని ఎప్పుడు అందిస్తారో చెప్పాలి" అని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లాయిపల్లి, కమ్మరపల్లి, పోతారం, పెద్దచీకోడు, పలు గ్రామాల్లో నత్త నడకన కొనసాగుతున్న 4 టీ లెవెల్ కెనాల్ పనులను ఇరిగేషన్ శాఖ ఎస్ఈ బసవరాజు,ఈఈ వేణుబాబు,ఏఈ విష్ణువర్ధన్ రెడ్డి,పెద్ద చీకోడు ఎంపీటీసీ లచ్చుమ్మగారి రామిరెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం పోతారంలో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ లు,బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఉన్నారు.

బీసీ స్టడీసర్కిల్ లో ఉచిత డీఎస్సీ శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న బీసీ స్టడీ సర్కిల్‌లో డీఎస్సీ(ఎస్ జి టి) రిక్రూట్మెంట్-2024 కు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సిద్దిపేట బీసీ స్టడీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ పి. కృష్ణదయాసాగర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులందరూ ఇట్టి ఉచిత శిక్షణకోసం ఈ నెల 22 వరకు ఐ ఎస్ బిసి స్టడీ సర్కిల్. సీపీఏ, జీవో వి. ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్ జి టి కి సంబంధించి, ఇంటర్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, కులం, ఆదాయం, ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థి యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షలకు మించకూడదని, ఆర్ ఓ ఆర్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, మరింత సమాచారం కోసం ఆఫీస్ వేళల్లో 08457-224941, 9966673095 ఈ ఫోన్ నెంబర్స్ ను సంప్రదించాలని తెలిపారు.

నేటి నుంచి పశువులకు టీకా శిబిరాలు

నవతెలంగాణ-నంగునూరు: పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి ఏప్రిల్ 15 వరకు నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాల శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పశు వైద్యాధికారి డాక్టర్ పుట్ట రాంరెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు నెలల వయసు పైబడిన అన్ని పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

కులాల ఓట్ల కోసమేనా?

- ప్రభుత్వ భూములను ఫలహారంగా పంచిన గత ప్రభుత్వం
- కుల సంఘాలు, యూనియన్‌ల పేరిట భవనాలు
- గజ్వేల్ అభివృద్ధిలో ఇండ్లు, భూములు కోల్పోయిన వారికి స్థలాలు ఇవ్వని సర్కార్
- గత ప్రభుత్వం చేసిన తప్పే ఈ ప్రభుత్వం చేస్తుందా?



నవతెలంగాణ-గజ్వేల్

కులాల ఓట్ల కోసం అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ వెంపర్లాడారు. అయినా అధికారంలోకి రాలేదు. అన్ని కులాలకు కార్పొరేషన్లు, సామాజిక భవనాలు నిర్మించిన గత ప్రభుత్వం ఓట్లు సాధించుకున్నది. అదే పంథా ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫాలో అవుతున్నారా? అన్న చర్చ జరుగుతోంది. రెడ్డి కార్పొరేషన్, మున్నూరు కాపు కార్పొరేషన్, పద్మశాలి, ఆర్యవైశ్య తదితర కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ఎన్నికల కోసమేనా అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గం సామాజిక భవనాలను, కార్పొరేషన్‌లో డైరెక్టర్లు ఇక్కడ ప్రాంతం నుండి ఎక్కువ మందికి చోటు లభించింది. కాంగ్రెస్ పార్టీ అదే ఫార్ములాను ముందుకు తీసుకుపోతూ మెదక్ పార్లమెంట్ స్థానంపై కాంగ్రెస్ గురి పెట్టిందని తెలుస్తోంది. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక ప్రాంతంలో ఆయా సామాజిక వర్గాల చెందిన ప్రముఖులకు కార్పొరేషన్‌లో డైరెక్టర్ పోస్టులు అంటగడుతున్నారు. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నుండి అధికార పార్టీ వైపు తిప్పుకుంటున్నారని తెలిసింది. అన్ని సామాజిక వర్గాలకు స్థానికంగా భవనాలు ఉన్నాయి మరికొన్ని సామాజిక వర్గాలకు స్థలాలు కూడా కేటాయించి ఉన్నాయి. వారికి నిధులు కేటాయిస్తామని కుల సంఘాలను అధికార పార్టీ మభ్యపెడుతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో కెసిఆర్, హరీష్‌రావు చేసిన విధంగానే ఈ ప్రభుత్వం కూడా చేస్తుందని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. కార్పొరేషన్లకు సామాజిక భవనాలకు కేటాయిస్తున్న స్థలాల్లో పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తే కొంత లాభం ఉంటుందని స్థానికులు కోరుతున్నారు. గజ్వేల్ ప్రాంతంలో గత ప్రభుత్వం సామాజిక భవనాలు , ఇతర సంఘాలకు ప్రభుత్వ భూములను కట్టబెట్టింది. గజ్వేల్ ప్రాంతంలో రైల్వే లైన్ ,రింగ్ రోడ్డు లో భూములు కోల్పోయిన రైతులకు మాత్రం భూమికి భూమి ఇవ్వలేకపోయింది. కనీసం ప్లాట్లు కూడా ఆ రైతులకు కేటాయించలేదు. గత ప్రభుత్వం స్థలాలు ఇస్తే మేము నిధులు ఇస్తామని కాంగ్రెస్ చెప్పుంది. రైతుల భూములు, రేడియల్ రోడ్లలో ఇల్లు కోల్పోయిన వారికి ఎక్కడ కూడా గత ప్రభుత్వం చిల్లిగవ్వ డబ్బులు ఇవ్వలేదు. ప్లాట్లు కేటాయించలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణి ప్రదర్శిస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలో మొత్తం ఏడు నియోజకవర్గాలు ఉండగా ఆరు నియోజకవర్గాల్లో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్ ,హరీష్‌రావు, ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, చింత ప్రభాకర్, మైపాల్ రెడ్డి లు ఉండగా మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఉన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ సీటుపై ఆసక్తికర చర్చ నడుస్తోంది.

భువనగిరి లోక్ సభ స్థానానికి సీపీఐ(ఎం) పోటి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

భువనగిరి లోక్ సభ స్థానానికి సీపీఐ(ఎం) పోటిచేస్తుందని,సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించి ప్రశ్నించే గొంతుకను పార్లమెంటు కు పంపించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.చేర్యాల మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం చేర్యాల,కొమురవెల్లి, మద్దూరు,దూల్మిట్ట మండలాల పార్టీ నాయకుల సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం లో మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని,కులాలు,మతాల పేరుతో విభజనలు తీసుకువచ్చి ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని,ఇలాంటి శక్తులను వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి లౌకిక తత్వాన్ని,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల హక్కులను కాలరాసి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు చేకూర్చే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తూ రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారని, దేశ ప్రయోజనాలను సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టి సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారాల మోపుతున్నారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో కార్పొరేట్ శక్తుల నుండి వేల కోట్ల రూపాయలు నిధులు సమకూర్చుకొని ఆ వివరాలను ప్రజలకు తెలియజేయకుండా చట్టాల్లో మార్పు తీసుకువచ్చి,ఆ అవినీతి సొమ్ముతో మళ్లీ గెలవాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద, అవినీతికర శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల,మద్దూరు మండలాల కార్యదర్శులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కష్టారెడ్డి, బండ కింది అరుణ్ కుమార్, అత్తిని శారద, రాళ్ల బండి నాగరాజు, తాడూరి రవీందర్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం







నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.పాఠశాలలో పై తరగతి చదువుతున్న విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. మండల విద్యాధికారి గా పి.రిశి వర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గా ఎం. ఆక్షిత, ఉపాధ్యాయులుగా ఇ.శశాంక్, ఎస్. సాయి విఘ్నేష్, ఎ. నవదీప్, వి.వర్షిత, బి. స్వప్న, బి.స్వప్న, బి.ప్రవళిక, సీ.హెచ్.అనురాగ్ సాయి లు వ్యవహరించారు.నంగునూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. రామస్వామి, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రాగుల వీరారెడ్డి, ఉపాధ్యాయులు వి.వి కొండల్ చారి,సి.హెచ్. లావణ్య లు పర్యవేక్షించి అభినంద నలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, బెదురు మల్లేశం, పరకాల శ్రీనివాస్ రెడ్డి, ఎన్న రాజు పాల్గొన్నారు.

నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.పాఠశాలలో పై తరగతి చదువుతున్న విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా కృషిత, డిఈఓగా అభిజిత్ రెడ్డి,ఎంఈఓగా రాంచరణ్ రెడ్డి, ఆర్జేడీ గా సాత్విక్ రెడ్డి,ఉపాధ్యాయులుగా శ్రీజ, అనూష, శరణ్య, తేజస్విని, శ్రీ హర్షసాత్విక, లిఖిత్ రెడ్డి,మహేష్, అభినవ్, యోగేందర్ తదితరులు వ్యవహరించారు. ఉత్తమ బోధన కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. రవీంద్ర రెడ్డి,నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఎర్రవల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు నిరంతరం శ్రమిస్తే తప్పకుండా విజయాన్ని అందుకోగలరని సూచించారు. స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా డీఈవోగా పి. దివ్య ,ఎంఈవో గా సి. హెచ్. కార్తీక్ ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్ . దీక్షిత చందు, ప్రసాద్ ,వినోద, ఆఫిఫా ,హర్షవర్ధన్, అక్షిత ,వినయ్ కుమార్ ,ఆనంద్ సి ఆర్ పి గా విగ్నేష్,పిఈటి గా సంజయ్ లు వ్యాసాలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం తుమ్మ .కుమార్ , రేణుక అన్నపూర్ణ శ్రావణి ,కవిత ,లక్ష్మి శ్రావణి , తదితరులున్నారు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని గట్టుతోట ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అబ్బుర పరిచారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వంగ విజయ మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు పాఠ్యాంశేతర కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వాములు కావడం ద్వారా అంతర్గతంగా ఉన్న నైపుణ్యాలు బహిర్గతం కావడానికి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ గా యాట శ్రావణ్ కుమార్, ప్రధానోపాధ్యాయుడి గా యాట వర్షిత, ఉపాధ్యాయులుగా యాట పూజ , పిట్టల అర్చన, బత్తెపు విజయ్, యాట ఉమేశ్, యాట భానుతేజ, యాట స్పందన వ్యవరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొడిపల్లి ప్రశాంత్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల విముక్తికి మార్క్సిజమే మార్గం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

పీడిత ప్రజల విముక్తికి మార్క్సిజమే మార్గమని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. కారల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా గురువారం చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో కారల్ మార్క్స్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ వర్గ పోరాటాల ద్వారానే సమాజం మారుతుందని,అంతరాలు లేని సమాజ నిర్మాణం సాధ్యమేనని ఆచరణలో నిరూపించిన గొప్ప సిద్ధాంత కర్త,ప్రపంచ మేధావిమార్క్స్ అని అన్నారు. ప్రపంచంలో కమ్యూనిజం ద్వారానే దోపిడీ లేని వ్యవస్థ సాధ్యమని, అనేక దేశాల్లో కార్మిక వర్గం దోపిడీ నుండి విముక్తి అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, చేర్యాల,మద్దూరు మండలాల కార్యదర్శులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి,చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,జిల్లా కమిటీ సభ్యులు ఆత్తిని శారద,బద్ది పడగ క్రిష్టారెడ్డి క్రిష్ణ బండకింది అరుణ్ కుమార్,తాడూరి రవీందర్, నాయకులు ముస్త్యాల ప్రభాకర్,దర్శనం రమేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలోనే గజ్వేల్ అభివృద్ధి



- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్ ప్రభుత్వం లోనే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి పనులను చేపట్టినట్లు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వార్డులు ఐదు, 17 వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గజ్వేల్ అభివద్ధి అన్ని రంగాల్లో చెందిందని వారు అన్నారు. కేసీఆర్ ,హరీష్‌రావుల కృషితో అభివృద్ధి చేసినట్లు వారు చెప్పారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులు తిరిగి తీసుకొచ్చి అభివద్ధి పనులను కొత్త ప్రభుత్వం చేపట్టాలని వారు కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అనేక పెండింగ్ పనులు ఉన్నాయని వాటిని పూర్తిచేయాలన్నారు. మున్సిపల్ పరిధిలోని 17, 5 వార్డులో హిందూ స్మశాన వాటికకు ప్రహరి గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక కౌన్సిల్ సభ్యులు శ్యామల మల్లేశం యాదవ్, లక్ష్మీ కిషన్ రెడ్డిలు ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు చేపడుతున్నారని అన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ముట్రాజ్ పల్లి, సంగాపూర్, ఆఫీసర్స్ కాలనీ, శివాలయం, హౌసింగ్ బోర్డ్ కాలనీలో తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, 19 వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సాగు నీరు అందించాలని రభస



నవతెలంగాణ -నంగునూరు

ఎండుతున్న పంట పొలాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఎంపీటీసీ సభ్యులు మూకుమ్మడిగా అధికారులను కోరారు. గురువారం నంగునూరు మండల సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుకా వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. రంగనాయక్ సాగర్ కుడి కాలువ నీరు కొన్ని గ్రామాలకే వస్తుందని వాగు అవతలి గ్రామాలకు సాగునీరు లేక వరిపొలాలు ఎండిపోతున్నాయని, గత ఏడాది ఈ సీజన్లో సాగు నీరు సమృద్ధిగా వచ్చిందని ఎంపీటీసీ సభ్యులు ఇరిగేషన్ అధికారి ఇర్ఫాన్ కు తెలియజేశారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటిని విడుదల చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ ఏఈ నర్సింగరావు తన నివేదికను వివరిస్తుండగా ఎండాకాలం దృష్ట్యా మిషన్ భగీరథ ద్వారా తాగు నీటిని కొరత లేకుండా ఇవ్వాలని సభ్యులు కోరారు. ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సమయంలో తప్పుగా నమోదు చేసిన లబ్ధిదారుల కోసం ఎంపీడీవో కార్యాలయంలో రీఎంట్రీ అవకాశం ఉందని మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. సర్వసభ్య సమావేశానికి గ్రామానికి కేటాయించిన ప్రత్యేక అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కావాలని సభ్యులు తెలియజేశారు. సమావేశానికి హాజరు కాలేని అధికారులపై చర్యలు తీసుకోవాలని మూకుమ్మడిగా ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీవో ను కోరారు. వ్యవసాయం, పశు పోషణ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, ఐసీడీఎస్, విద్యా శాఖ, ఐకేపీ, ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు తమ నివేదికను సమావేశంలో వివరించారు.ఎంపీటీసీలు బెదురు తిరుపతి,కోల సునీత,ఏటీ తులసి, నిమ్మ రవీందర్ రెడ్డి, ఎడ్ల జ్యోత్స్న, కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.రహీం పాషా, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా మోతే గ్రామ దళితవాడ

- పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు
- ఏండ్లు గడిచినా మోక్షం లేదు



నవతెలంగాణ -మిరు దొడ్డి: దళిత వాడంటే రాజకీయ నాయకులకు పట్టింపు లేదు. ఏండ్ల తరబడి సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసినా నేటి వరకు నిర్మాణపనులు ప్రారంభం కాలేదు. ఇప్పటివరకు దళిత వాడ అభివృద్ధి చెందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలోని దళితవాడ లో సిసిరో నిర్మాణం కోసం ఎన్నో ఏండ్లుగా భూమి పూజ చేశారు నేటికీ నిర్మాణ పనులు పూర్తిగా కాకపోవడం శోచనీయం. అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలోని ఒకటో వార్డులో గత పాలకుల కాలంలో ప్రారంభించి నటువంటి ఎన్ఆర్ఈజీఎస్ మట్టి రోడు ప్రారంభించి ఐదు సంవత్సరాలు అయింది. కానీ నాటి నుంచి నేటి వరకు ఈ పని అసంపూర్తి గానే మిగిలిపోయింది. ఈ యొక్క సిసి రోడ్డు మురి కి కాలువ నిర్మాణం రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా స్పెషల్ ఆఫీసర్ పాలనలో అధికారులు పట్టించుకుని ఆ రోడ్డును పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. సర్పంచ్ ప్రారంభమైన సమయంలో భూమి పూజ చేసిన నిర్మాణ పనులు నేటికీ కాకపోవడం ఏంటి అని ప్రశ్నించారు. దళితుల పట్ల ఇంత వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు ఇప్పటికైనా దళితవాడలోని సిసి రోడ్డు నిర్మాణం పనులు మురికి కాల నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-మర్కుక్

మొక్కజొన్నలో తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి డా.టి నాగేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న పంటను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు ప్రభావం ఎక్కువగా ఉందని తెలియజేశారు. మొదటి దశ గొంగళి పురుగులు ఆకులపై పత్రహరితాన్ని గోకి తింటూ ఆకులపై రంధ్రాలు చేస్తుందన్నారు. వారం నుంచి పది రోజులలోపు కత్తెర పురుగు ఉనికిని గమనించే లింగాకర్షక బుట్టలు ఎకరానికి 8 నుంచి 10 అమర్చుకోవాలని సూచించారు. పురుగు ఉధృతిని అరికట్టేందుకు ఇమామేక్తిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు, క్లోరాంత్రనిలిప్రోలు 80 మిల్లీలీటర్లు నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్, విష్ణు వర్థన్, రైతులు, తదితరులున్నారు.

నీలం మధుకే ఎంపీ టికెట్ కేటాయించాలి

నవ తెలంగాణ- దుబ్బాక : అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు నీలం మధు ముదిరాజ్ కే మెదక్ ఎంపీ టికెట్ ను కేటాయించాలని ఎస్.ఎం.ఆర్ యువసేన మండల నాయకులు గడ్డం శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. నీలం మధు కు ఎంపీ టికెట్ ను కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలిపించుకొని సీఎం రేవంత్ రెడ్డికి మెదక్ ను బహుమతిగా అందిస్తామన్నారు. నీలం మధు ముదిరాజ్ జన్మదిన సందర్భంగా శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహ చౌరస్తా వద్ద ఎస్ఎంఆర్ యువసేన నాయకుల ఆధ్వర్యంలో భారీ కేకును కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ దుబ్బాక మండలాధ్యక్షుడు కొంగర రవి ముదిరాజ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ ముదిరాజ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఆకుల భరత్,మిరుదొడ్డి మండలాధ్యక్షుడు చెన్నై భూపాల్ గౌడ్,ప్రశాంత్, పెండల రామస్వామి, లోకం నర్సింలు, ప్రసాద్, రాజు, మహేష్, భాస్కర్, ప్రశాంత్, శేఖర్, కనకరాజు, రాకేష్, బాలశేఖర్, భాస్కర్, పలువురు ఎంఎస్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



ముగిసిన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిబ్రవరి 28 నుండి గురువారం వరకు జరిగిన ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని కళాశాల ప్రిన్సిపాల్ బి. కిషన్ తెలిపారు. గురువారం జరిగిన పరీక్షలో ద్వితీయ సంవత్సర విద్యార్థులు 141 మందికి గాను 140 మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరు ఐనట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా సాగేందుకు సహకరించిన సిబ్బందికి, పోలిస్, వైద్య, ఆర్టీసీ, తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మర్పడగ పాఠశాలలో స్వయంపాలన

నవ తెలంగాణ - కొండపాక

కొండపాక మండలం మర్పడగ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా ముబీన్, ఎంఈఓ గా చరణ్ , హెచ్ఎం గా వైష్ణవి, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అలాగే తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠాలు బోధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి జీపీఏతో ఉత్తీర్ణత పొందాలని ఆకాంక్షించారు.

ప్రైవేట్ కంపెనీలకు ధీటుగా వ్యవసాయ పరిశోధన విత్తనాలు

మొక్కజొన్నలో డిహెచ్ఎం, కేఎస్ఎంహెచ్ మేలైన వంగడాలు
వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న పంట
వ్యవసాయ విశ్వవిద్యాలయ అధిపతి డాక్టర్ నగేష్

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్



ప్రైవేట్ కంపెనీల దీటుగా వ్యవసాయ పరిశోధన స్థానం తయారు చేసిన మొక్కజొన్న విత్తనాలు మేలైనవని వ్యవసాయ విశ్వవిద్యాలయాధిపతి డాక్టర్ నగేష్ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో రైతు పొలంలో పండించిన మొక్కజొన్న డిహెచ్ఎం182, 206 మరియు కేఎస్ఎం హెచ్ 4191 హైబ్రిడ్ రకాలను తోర్నాల వారి ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ అధిపతి డాక్టర్. నగేష్ కుమార్ మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న పంటను రైతులు వేసుకున్నట్లయితే రైతులు నికర ఆదాయం తో పాటు పంట మార్పిడి జరుగుతుందని, అదేవిధంగా మార్చి , ఏప్రిల్ మాసలలో పడే వడగండ్ల నుంచి కూడా రైతులు పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. మార్కెట్ లో లభ్యమవుతున్న ప్రైవేట్ మొక్కజొన్న విత్తనాలకు దీటుగా వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నుంచి విడుదలైన రకాలు సమర్థవంతంగా చీడపీడలను తట్టుకొని , వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతులకి మంచి దిగుబడులను అందిస్తాయి అన్నారు. రైతులు అధిక ధరలు ఉన్న ప్రైవేట్ విత్తనాలకు బదులుగా , పరిశోధన స్థానం నుంచి వెలువడిన విత్తనాలను వాడుకొని మంచి నికర ఆదాయం పొందవచ్చునని సూచించారు . ఈ రకమైన దిగుబడి ఎకరానికి 35 - 40 పొందవచ్చని అన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంచుకొని అధిక దిగుబడి పొందాలని సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ ఎస్ శ్రీదేవి , సీనియర్ శాస్త్రవేత్త డా. మల్లయ్య మండల వ్యవసాయ అధికారి పరశురాం రెడ్డి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్లు డా.విజయ్ శాస్త్రవేత్తలు పల్లవి ,ఉమారాణి సరిత, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రేమ్ సాయి మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి , రైతులు తిరుపతి రెడ్డి , కనకయ్య , రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యజీవితంలో సైన్స్‌ని అలవాటు చేసుకోవాలి

అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్.

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



నిత్య జీవితంలో సైన్సును అలవాటుగా చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ అన్నారు . గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు ఆదర్శ పాఠశాల లో తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో భాగంగా ఇర్కోడ్ పాఠశాల విద్యార్థులు అశ్విన్, ఉదయ్ మరియు సూర్యతేజ రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరిచినందుకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకోవాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులుకు హాల్ టికెట్స్ పంపిణీ చేశారు. గత సంవత్సరం ఫలితాల మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పదో తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో సిద్దిపేట జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో సమ్మిరెడ్డి ,స్పెషల్ ఆఫీసర్ పరశురాము రెడ్డి తెలంగాణ జనా విజ్ఞాన వేదిక పూర్వా అధ్యక్షులు బి.ఎన్.రెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు కేవీ రావు ప్లానిటోరియం డైరెక్టర్ రఘునందన్ , ప్రిన్సిపాల్ బుచ్చి బాబు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

గ్రామాల్లో పేరుకున్న పేరుకు పోతున్న సమస్యలు

సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆగ్రహం
వాడివేడిగా మిరుదొడ్డి మండల సమావేశం

నవ తెలంగాణ -మిరుదొడ్డి



అధికారుల తీరుపై సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సాగునీరు, విద్యుత్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. ఎంపీపీ గజ్జల సాయిలు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అల్వాల గ్రామంలో మధ్యాహ్న సమయంలో కూడా విద్యుత్ లైట్లు వెలుగుతున్నాయని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు ఆరోపించారు. గ్రామాలలో సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలియజేసినా సమస్య పరిష్కారానికి కృషి చేయలేదని విమర్శించారు. రోజుల తరబడి సమస్యలు అలానే ఉన్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏంటని అధికారులను నిలదీశారు. గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్ రెడ్డి, తహాసిల్దార్ గోవర్ధన్, వ్యవసాయ అధికారి మల్లేశం, ఎంఈఓ ప్రభుదాస్ పాల్గొన్నారు.

మంచినీటి సమస్య రాకుండా చూడాలి

ప్రజలకు అందుబాటులో ఉండాలి
సమావేశంలో అధికారుల సూచనలు

నవతెలంగాణ - జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక ఎంపిడిఓ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు . ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అందించే సౌకర్యాలు అందే విధంగా చూడాలని తెలిపారు. అలాగే గ్రామంలో కార్యక్రమాలు ఉన్న సమయంలో గ్రామంలో గల మాజీ సర్పంచ్ల, స్థానిక నాయకుల సహకారం తీసుకొని కార్యక్రమాలు విజయవంతమయ్యే విధంగా చూడాలని తెలిపారు. అనంతరం ఎంపీటీసీ కవిత మిషన్ భగీరథ ఏ ఈ కి వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకొని గ్రామములోని అన్ని కాలనీలకు తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జగదేవపూర్ గ్రామంలో రెండు మూడు కాలనీలకు నీళ్ల రావడంలేదని వచ్చినవారు నీటిని వృధా చేస్తున్నారని అన్నారు. అన్నిటిని సమన్వయం చేస్తూ అందరికి సమానంగా నీరు అందే విధంగా చూడాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, తాసిల్దార్ చంద్రమోహన్, ఎంపీడీవో శ్రీనివాస వర్మ ఎంపీటీసీలు కిరణ్ గౌడ్,మహేందర్ రెడ్డి, కవిత శ్రీనివాస్ రెడ్డి ,రమ్యరవి, మహేష్ యాదవ్, కావ్యదర్గయ్య, స్రవంతి శివకుమార్, మండల కోఆప్షన్ ఎక్బల్, ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమం కోసం టవరెక్కిన యువకులు

సుమారు 2 గంటల పాటు నిరసన
సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క రావాలని పట్టు
ఎంపీడీఓ సూచనతో కిందికి

నవతెలంగాణ-బెజ్జంకి





వృద్ధులకు,అనాథ పిల్లలకు అనాథ ఆశ్రమం నిర్మించాలని ముగ్గురు యువకులు మండల కేంద్రంలోని సెల్ టవరెక్కి గురువారం నిరసన తెలిపారు.కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చీమలకుంట పల్లి,జంగపల్లి గ్రామాలకు చెందిన బామండ్ల రాజు,కొంకటి వేణు,మంకాల ప్రశాంత్ కరీంనగర్ పట్టణంలో పలువురు వృద్ధులకు, అనాథలకు తోచిన విధంగా సహాయమందజేస్తూ సామాజిక సేవ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం వృద్ధులకు,అనాథలకు బెజ్జంకి మండలంలో ఆశ్రమం నిర్మించాలనే ప్రధాన డిమాండ్ తో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క వచ్చి హామీ ఇవ్వాలని సుమారు రెండు గంటల పాటు టవరెక్కి నిరసన తెలిపారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మీ డిమాండ్ ను అధికారుల దృష్టికి తీసుకువేళ్లేల కృషి చేస్తామని పలుమార్లు సూచించినా వారు తిరస్కరించారు. ఎంపీడీఓ లక్ష్మప్ప టవర్ వద్దకు చేరుకుని మీ డిమాండ్ ను పై అధికారుల దృష్టికి తీసుకువేళ్లే యత్నం చేస్తామని సూచించడంతో యువకులు టవర్ దిగిరావడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. తమ ఆర్థిక ప్రయోజనాలు, గుర్తింపు,సంచలనం కోసమో నిరసన తెలుపలేదని.. ఎందరో వృద్ధులు,అనాథలు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలనే సదుద్దేశంతోనే టవరెక్కి నిరసన తెలిపినట్టు బామండ్ల రాజు ఎంపీడీఓ వద్ద అవేదన వ్యక్తం చేశారు.యువకుల డిమాండ్ ను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లే యత్నం చేస్తామని ఎంపీడీఓ సూచించారు.

అత్మహత్యలకు నిలయంగా...

మండల కేంద్రంలోని ఎయిర్ టెల్ టవర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో అత్మహత్యలకు నిలయంగా మారింది.గతంలో యువకుడు టవర్ పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జరిగింది.మరికొందరు అత్మహత్యకు యత్నించగా పోలీస్ అధికారుల ప్రత్యేక చొరవతో ప్రమాదాలు తప్పాయి.

గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్

5గురిపై కేసు, 417 గ్రాముల గంజాయి స్వాధీనం
నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి
విశాఖపట్నం నుంచి సిద్దిపేట జిల్లాకు గంజాయి విక్రయం
వివరాలు వెల్లడించిన సిఐ శ్రీను

నవతెలంగాణ-సిద్ధిపేట రూరల్



అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నిందితులను పట్టుకొని కేసు నమోదుచేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు సిఐ శ్రీను గురువారం తెలిపారు. సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదుగురు నిందితులు గత కొంతకాలంగా విశాఖపట్నం నుంచి అక్రమంగా గంజాయిని కొనుగోలు చేసుకొని వచ్చి కొంత వారు సేవించి మిగిలిన గంజాయిని ఎక్కువ ధరకు అమ్మేందుకు సిద్ధిపేట జిల్లా నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ శివారులో ఉన్నారు. బుధవారం పోలీసులకు నమ్మదగిన సమాచారం వచ్చిందని రావడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వెళ్లి దాడి చేసి ఐదుగురు నిందితులు యండ్ల అరవింద్ (గ్రామం లక్ష్మీదేవి పల్లి). గట్టు వినీల్ (సుభాష్ నగర్ పోచమ్మ టెంపుల్), ఇష్తాకర్ (సిద్దిపేట పట్టణం), మహమ్మద్ రఫిక్ (ఇందిరమ్మ కాలనీ), మరో మైనర్ అబ్బాయిని పట్టుకున్నారు. వారి నుంచి 417 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని, ఐదుగురు నిందితులను జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. నిందితులు జల్సాలకు అలవాటుపడి వారు చేసే పనిలో వచ్చే డబ్బులు సరిపోక గంజాయి వ్యాపారం చేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని, ఈ నేరానికి పాల్పడినట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఆదేశానుసారం గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సమూలంగా అరికట్టడంకై ప్రత్యేక బృందాలు ద్వారా గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కావద్దని, ఆరోగ్యం క్షీణించి రోగాల బారిన పడి, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఎవరైనా అక్రమంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా , కలిగి ఉన్న వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా గ్రామాల్లో అమ్మిన, ఇతరుల వద్ద నుంచి కొనుగోలు చేసిన, రవాణా చేసినట్లు ఏదైనా సమాచారం ఉంటే 100 కాల్ చేసి, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కాల్ చేసి సమాచారం అందించాలన్నారు . సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అపూర్వ రెడ్డి, పోలీసులు ఉన్నారు ..

ప్రాణం తీసిన కూలీ డబ్బులు

రూ.500ల కోసం ఇరువురి మధ్య గొడవ
కట్టెతో దాడి చేసి రాయితో కొట్టి చంపిన వైనం
వివరాలు వెల్లడించిన సిఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి

నవతెలంగాణ -సిద్ధిపేట రూరల్



ఇటీవల ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాల వద్ద గుర్తు తెలియని దుండగులు హత్య చేసిన కేసును గురువారం రూరల్ పోలీసులు చేదించి నిందితుడిని పట్టుకున్నారు. ఈ మేరకు రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అపూర్వ రెడ్డితో కలిసి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బండి రమేష్ కాలకుంట కాలనీలో నివాసం ఉంటూ పది రోజుల క్రితం తిరుపతితో కలిసి కూలీ పనికి వెళ్లేవాడు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీన ఎల్లంకి కాలేజీ సమీపంలో కొత్తగా ఇల్లు నిర్మిస్తుండగా రమేష్, తిరుపతి, రాజయ్యలు ముగ్గురిని మేస్త్రి శ్రీనివాస్ కూలీ పనికి రమ్మన్నారు. పని ముగిసిన అనంతరం మేస్త్రి శ్రీనివాస్ తిరుపతికి కూలీ డబ్బులు రూ. 2000 వేలు ఇచ్చాడు. దీంతో తిరుపతి తోటి కూలీలైన రమేష్ , రాజయ్యలకు రూ.500 చొప్పున ఇచ్చి మిగిలిన రూ.1000 తన దగ్గర ఉంచుకున్నాడు. ఇదిలాఉండగా మరుసటి రోజు 11వ తేదీన రమేశ్‌కు పని దొరకక పోవడంతో నిందితుడు రమేష్, తిరుపతి వద్ద ఉన్న రూ. వెయ్యి నుంచి రూ.500 ఇవ్వమని అడిగాడు. దీంతో బదులిచ్చిన తిరుపతి కూరగాయలు, ఇతర వస్తువులు తీసుకొని వస్తానని చెప్పి మార్కెట్‌కు వెళ్ళాడు. మార్కెట్ నుంచి కూరగాయలతో పాటు మద్యం బాటిల్ తీసుకొని వెళ్ళాడు. దీంతో పని వద్దనే ఉన్న గుడిసెలో రమేష్ , తిరుపతి ఇద్దరు కలసి మద్యం సేవించారు. తర్వాత ఇద్దరి మధ్య డబ్బుల విషయమై గొడవ జరిగడంతో ఆవేశానికి లోనైన తిరుపతి అక్కడే ఉన్న కట్టెను తీసుకొని రమేష్‌ను కొట్టాడు. ఇరువురి మధ్య తోపులాట జరగడంతో తిరుపతి చేతిలో నుంచి అదే కట్టెను లాక్కుని తిరుపతి తలపై రమేశ్ బలంగా కొట్టడంతో క్రింద పడిపోయాడు. దీంతో ఎల్లంకి కాలేజీ సమీపంలో ఉన్న బురద కాలువలో తిరుపతిని పడేసిన రమేష్ పక్కనే ఉన్న బండరాయితో తలపై కొట్టి దారుణంగా హత్య చేశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న అనంతరం రూరల్ సీఐ శ్రీను పరిశోధన చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తిరుపతిని బండరాయితో కొట్టి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో రమేష్‌ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సిఐ శ్రీను తెలిపారు.

నస్కల్ గేటు నుంచి వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని నస్కల్ ఎక్స్ రోడ్డు నుంచి చిలుకలమ్మ గుడి వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మండల మాల మహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య కోరారు. ఈ మేరకు ఇన్చార్జి ఆఫీసర్ సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని నస్కల్ ఎక్స్ రోడ్ నుంచి చిలకలమ్మ గుడి వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఇన్చార్జి ఆఫీసర్ సురేష్ కుమార్‌కు వినతి పత్రము అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో దొంగల బెడద విపరీతంగా ఉన్నందున దళితవాడకు వెళ్లాలంటే గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. గతంలో అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. సిసి రోడ్ వెంబడి కరెంటు పోల్స్ ఉన్నాయి కానీ లైట్లు లేక చిమ్మ చీకటి ఉంటుందన్నారు. కేబుల్ వైరు వేసి లైట్‌లు ఫిట్టింగ్ చేస్తే, ఎలాంటి భయం లేకుండా రాకపోకలు జరుగుతాయన్నారు. ఇందుకు నిజాంపేట ఇన్చార్జి ఆఫీసర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే వీధిలైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి వినత్పత్రాన్ని పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బండారి ఎల్లం, బండారి యాదగిరి, నాగమణి, చిన్నవాయి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

గోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం

ఎఫ్డిసి మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్



భద్రాచలంలోని సీతారాముల కల్యాణానికి అందించే గోటి తలంబ్రాల దీక్ష గురువారం కృష్ణాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు తలంబ్రాల ప్యాకెట్లను ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించిన భద్రాచల దేవస్థానం అపర రామదాసుగా కీర్తించి 150కిలోల వడ్లను అందించడం తెలంగాణ రాష్ట్రంలోని ఏ సంస్థ కు ఇవ్వని అవకాశాన్ని గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి ఇవ్వడం హర్షించదగ్గ గొప్ప విషయమన్నారు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ పేరును భద్రాచల దేవస్థానంలో చిరస్థాయిగా నిలబెట్టిన అపర రామభక్తుడు రామకోటి రామరాజు ధన్యుడన్నారు. గత సంవత్సరం కూడా గోటి తలంబ్రాల దీక్షలో వేలాది భక్తులు పాల్గొన్నారని ఈ సంవత్సరం 150కిలోల వొడ్లు వోలవాలి కాబట్టి లక్షల మంది భక్తులే లక్ష్యం అని శ్రీకారం చుట్టిన రామకోటి రామరాజు జీవితం ధన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాలయంలో అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, ఇటిక్యాల చంద్రశేఖర్, నంగునూరి సత్యనారాయణ, గుంటుకు రాజు, తాళ్ల పండు, కరాటే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వర్గల్ : ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు పుణ్యక్షేత్రాల ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దేవాదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ లో భాగంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాటుకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారిని అన్నపూర్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 20 రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.

ప్రతి విషయాన్ని సూక్ష్మంగా ఆలోచించాలి

శారదా నికేతన్ హైస్కూల్ లో సైన్స్‌ఫేర్

నవ తెలంగాణ - సిద్దిపేట



చిన్న వయస్సు నుంచే విద్యార్థులు ప్రతి విషయాన్ని సూక్ష్మంగా ఆలోచిస్తూ, హేతువాద దృక్పథాన్ని పెంపొందించుకోని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, సిద్దిపేట అర్బన్ తహసిల్దార్ సలీమ్ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని శారదా నికేతన్ హైస్కూల్ లో సైన్స్‌ఫేర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఇష్టమైన రంగాల వైపు ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు చేపట్టిన రాకెట్, సోలార్, మానవ శరీరం, ఇతర అంశాలపై తయారుచేసిన నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మున్సిపల్ చైర్ పర్సన్‌కు నమూనా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రాజేశం, 38వ వార్డ్ కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మ పాఠశాల డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ రతీశ్, మాజీ కౌన్సిలర్ ధర్మవరం స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రఘునందన్ రావును కలిసిన సింగం

నవతెలంగాణ-మర్కుక్



బిజెపి మర్కుక్ మండల ఇంచార్జి సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా గురువారం కలిసిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.

రఘునందన్ రావు నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ- రాయపోల్



మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా రవనందన్ రావును అధిష్టానం ప్రకటించడం పట్ల మండలంలో గురువారం బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు రాజాగారి రాజు గౌడ్ మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్ రావును అధిష్టానం ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. రఘునందన్ రావుకు అధిష్టానం సముచిత కల్పించడంతో మెదక్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల్లో యువకులు ప్రజలు స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. రఘునందన్ రావును గెలిపించేందుకు బిజెపి కార్యకర్తలు సైనికుడిల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ బీజేపీ అధ్యక్షులు మాదాసు వెంకట గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్, నాయకులు హరికృష్ణ, నీల చంద్రం, ప్రభాకర్ రెడ్డి, రాజు గౌడ్, తిరుపతిరెడ్డి, బాలకృష్ణ, సత్యపాల్, లక్ష్మణ్, రాజిరెడ్డి, స్వామి, కృష్ణ, నరేష్ గౌడ్, రామచంద్రం, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడల నుంచి బంగారం చోరీ

నవతెలంగాణ-మిరుదొడ్డి



మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడును ఎత్తుకెళ్లిన ఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండలం ఏనగుర్తి గ్రామానికి చెందిన కోయడ యాదమ్మ(50) చౌదర్పల్లి కమాన్ వద్ద కల్లు విక్రయిస్తుండగా, ద్విచక్ర వాహనంపై అక్కడికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి మెడలో నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేసుకొని, సీసీ పుటేజీల ఆధారంగా నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

విశారదన్ మహరాజుకు ఆర్ఎస్పి బహిరంగ క్షమాపణ చెప్పాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహరాజుపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రవిబాబు డిమాండ్ చేశారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశారద మహరాజ్ గత పదిహేను సంవత్సరాలుగా నిజాయితీగా పూలే, అంబేడ్కర్, సాహుమహారాజ్ , కాన్సీరాముల సిద్ధాంతాలను సైకిల్ యాత్రలు, మహాకాళి నడక ద్వారా ప్రచారం చేశారని అన్నారు. నీ కుటుంబం కోసం అగ్రకుల రాజకీయ పార్టీల దగ్గర ఎమ్మెల్యే టికెట్లు అడుకున్నది నిజం కాదా, ఒక్క ఎంపీ టికెట్ కొరకు తెలంగాణలో మూడున్నర కోట్ల మంది బహుజనుల ఆత్మగౌరవాన్ని కెసిఆర్ పాదాల కింద తాకట్టుపెట్టింది నిజం కాదా అని ఆర్ఎస్పిని ప్రశ్నించారు.

ఘనంగా నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -నంగునూరు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను గురువారం నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సెల్ మండల అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నీలం మధుకు శుభాకాంక్షలు తెలిపారు. కేకును కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు,రాగుల కృష్ణ, ఎక్కరాజు, గడ్డం కరుణాకర్‌రెడ్డి, దేవులపల్లి చింటూ, ప్రవీణ్, సత్తయ్య దాసరి నర్సింలు, భాను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాజు గౌడ్

నవతెలంగాణ - కొమురవెల్లి



కొమురవెల్లి గౌడ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజు గౌడ్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌడ సంఘానికి చెందిన 43 మంది సభ్యుల సమక్షంలో గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా తాళ్లపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా ముత్యం చిన్న పర్శరాములు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శివలింగు రమేష్ గౌడ్, కోశాధికారిగా బత్తిని శివయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులుగా ముత్యం బాలనర్స్ గౌడ్, దొడ్ల విష్ణుమూర్తి గౌడ్, కార్యదర్శులుగా ముత్యం స్వామి గౌడ్, దొడ్ల చిన్నస్వామి గౌడ్, ముఖ్య సలహాదారులుగా దొమ్మాట రమేష్ గౌడ్, బత్తిని చిన్న నరసింహులు గౌడ్, సంగం కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు తల్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ గౌడ సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని యాదయ్య గౌడ్, పెద్ద నరసింహులు గౌడ్, ముత్యం కరుణాకర్ గౌడ్, కొయ్యడ నరేష్ గౌడ్, దొడ్డ వెంకట స్వామి గౌడ్, దొమ్మాట ఆంజనేయులు గౌడ్, ముత్యం శేఖర్ గౌడ్, మంతపురి దేవయ్య గౌడ్, చందు గౌడ్, బత్తిని శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతనోత్తేజంతో పనిచేయాలి

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్
జిల్లా అధ్యక్షులుగా శేషాచారి ఎన్నిక



నవతెలంగాణ - మెదక్

కొత్తగా ఏర్పడిన కార్యవర్గం నూతన ఉత్తేజంతో పనిచేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టీఎన్జీవో భవన్లో జిల్లా వసతి గృహ సంక్షేమ శాఖ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం మూడు సంవత్సరాల కాల పరిమితి పూర్తయినందున తిరిగి సర్వసభ్య సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రక్రియ చేపట్టినందుకు అభినందించారు. నూతన కార్యవర్గం విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూనే ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం, ఉద్యోగుల సంక్షేమం కోసం టిఎన్జీవో సంఘం తలపెట్టే కార్యక్రమాలలో ప్రధాన భాగస్వామ్యమై సంఘ బలోపేతం కోసం తమ వంతు కృషి చేయాలన్నారు. నూతన పెన్షన్ విధానం, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు, ఆదాయ పన్ను పరిమితి పెంపు తదితర సమస్యల పై సంఘటితంగా పోరాడి సాధించుకునే బాధ్యత భుజాన వేసుకుందామన్నారు. రాబోయే తరాలకు ఉద్యోగ వర్గాన్ని అందించి మార్గదర్శకత్వం కావాలన్నారు. అనంతరం నూతనంగా ఏకగ్రీవ ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ అజ్మీ కార్యదర్శి మాధవ్ గౌడ్ లతో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు మంగ మనోహర్, పటాన్ చెరువు యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, వసతి గృహ సంక్షేమ శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేందర్, మాజీ కార్యదర్శి శ్రీనివాస్, బద్రి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక:

అధ్యక్షులుగా కే శేషాచారి, కార్యదర్శిగా పి శేఖర్, సహాధ్యక్షులు ప్రణయ్ కుమార్, కోశాధికారిగా తులసి రామ్, ఉపాధ్యక్షులుగా డి శివరాం, భాను సింగ్, ఎస్ నరసింహులు, డి సత్యనారాయణ, భూలత, సంయుక్త కార్యదర్శులుగా వై జనార్ధన్, యాదయ్య, సుధాకర్ రెడ్డి, ఉమా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రమేష్, ప్రచార కార్యదర్శిగా నవీన్ చారి క్రీడల కార్యదర్శిగా స్వామి, ఆఫీస్ సెక్రటరీ బి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా జుబేదా, గాయత్రి, దీప, సుమన్, విక్రమ్ స్వామి, సత్యనారాయణలు ఎన్నికయ్యారు.

ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించాలి


డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవ తెలంగాణ- రాయపోల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో పనిచేసే కూలీలకు, ఉద్యోగులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం అనాజిపూర్, నర్సంపేట గ్రామాలలో ఉపాధి కూలీలను, ఉద్యోగులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా కూలీలకు, ఎపిఓ, టెక్నికల్ అసిస్టెంట్, పిల్డ్ అసిస్టెంట్ లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనాలు అందక నరకయాతన పడుతున్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని, కూలీలతో పాటు ఉద్యోగులకు కూడా సకాలంలో వేతనాలు రాక, కుటుంబ అవసరాలను తీర్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయంలో కూలీలకు వేతనాలు చెల్లించడంలేదని గ్రామాలలో ఎక్కువ మంది ఉపాధి హామీ పనికి కూలీలు రావడం లేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులలో కోత విధిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఉపాధి హామీ హక్కుల పరిరక్షణ ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ కూలీలకు, ఉద్యోగులకు వెంటనే పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, బ్యాగరి రాజయ్య, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదవధువు కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో బీసీ కాలనీకి చెందిన నిరుపేద వధువు కుటుంబానికి నంగునూరు ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్ యాభై కిలోల బియ్యాన్ని అందజేశారు.భువనాద్రి లక్ష్మి-నర్సింహులు కూతురు కవిత. వారి కుటుంబ పరిస్థితి గురించి ఎంపీటీసీ గ్రామస్తుల ద్వారా తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు గౌర బోయిన స్వామి ముదిరాజ్, వధువు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ అన్నారు . గురువారం నారాయణరావుపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీరందించడం జరుగుతోందన్నారు.. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా గామాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకముందే చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టు కాలువలతో త్వరగా సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. నారాయణరావుపేట మండలంలోని పది గ్రామాలు ఆదర్శంగా ఉన్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో మండలాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని చెప్పారు. ఎంపీటీసీ హరీశ్ 11 తీర్మానాలు ప్రవేశ పెట్టగా ఎంపీపీ ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్ బలపరిచారు. ముఖ్యంగా మండల కేంద్రంలో సమీకృత కార్యాలయాల సముదాయం ఏర్పాటు చేయాలని, నారాయణరావుపేట జ్యోతి బాపులే గురుకుల హస్టళ్లను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని, గుర్రాలగొంది ఎస్సీ గురుకుల హాస్టల్ కు పక్కా భవనం ఏర్పాటు చేయాలని రెండు గురుకులాలకు భూమి సేకరించడం జరిగిందని తెలిపారు. మండలంలోని గ్రామాలు రెండు పోలీసు స్టేషన్లు, రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్నాయని మండల యూనిట్ ఏర్పాటు చేయాలని పలు తీర్మానాలు చేశారు. సభ్యులందరూ తీర్మానాలను ఆమోదించారు.

సెల్‌ఫోన్‌లతో కొందరు బిజీ..

ఓ వైపు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుంటే



కొంతమంది అధికారులు ఎవరికి వారే సెల్ ఫోన్ లలో బీజీగా ఉన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల మండల సమావేశంలో చర్చించి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత మరిచి సెల్ ఫోన్ లో నిమగ్నయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీవో శ్రీనివాస్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, ఎంఈవో యాదవరెడ్డి, ఏఈలు పవన్ కుమార్, తిరుపతి,. వేంకటేశ్, ఏఓ వెంకట రమణి, ఏపీఎం ధర్మసాగర్, ఎపివో స్రవంతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దుద్దెడ ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ డే

నవ తెలంగాణ - కొండపాక

కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. త్వరలో పదోతరగతి పరీక్షలు జరగనున్నందున వారికి ఫేర్వెల్ డే జరిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిచారు. కార్యక్రమంలో చంద్రబాను, రజిని, భారతి, యాదగిరి, కీరణ్మయి,ఎసుమనీ, రాధాకృష్ణ, ఉమారాణి, హైమావతి, అరుణ, శ్రీదేవి, తిరుపతి, మాధవి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

నవతెలంగాణ- దుబ్బాక

ముదిరాజుల సంక్షేమం వారి అభ్యున్నతి కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని కాంగ్రెస్ దుబ్బాక మండలాధ్యక్షుడు కొంగర రవి ముదిరాజ్ అన్నారు.శుక్రవారం దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో ముదిరాజుల ఆర్థిక స్థితిగతులు కుంటుపడ్డాయని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి తమకు బాసటగా నిలిచిందని కొనియాడారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు,కాంగ్రెస్ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్,దుబ్బాక మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ ముదిరాజ్ ఉన్నారు.

రఘునందన్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-తొగుట

మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గా రాఘనందన్ రావు ను ప్రకటించడం హర్షించదగ్గ విషయమని తుక్కాపూర్ మాజీ సర్పంచ్, బీజేపీ మండల అధ్య క్షుడు చిక్కుడు చంద్రం అన్నారు. గురువారం మండల బీజేపీ కార్యవర్గం సభ్యులు రఘునందన్ రావును కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి విభీషన్ రెడ్డి, వెంకట్రావు పేట ఎంపీటీసీ కంకణాల నర్సింలు, చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు, గుడికందుల మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు చంద్ర శేఖర్ గౌడ్, బాల్ రెడ్డి, తోగుట మండల శాఖ సభ్యులు ఉన్నారు.

దూదేకుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

మహమ్మద్ సాజిద్

నవ తెలంగాణ-రాయపోల్

రాష్ట్రస్థాయిలో కులాల వారీగా 16 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసినట్టే ముస్లిం మైనారిటీ దూదేకుల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ముస్లిం నూర్ బాష్ /దూదేకుల వృత్తి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనాభా పరంగా 20 లక్షలు మంది మైనార్టీ ముస్లిం దూదేకులు ఉన్నారని అన్నారు. సచార్ కమిటి రిపోర్ట్ ప్రకారం దళితుల కంటే దూదేకుల సంఘీయులు వెనుకబడి ఉన్నారని రిపోర్ట్ స్పష్టంగా తెలిపారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

తుక్కాపూర్ రెడ్డి సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, నరేష్ రెడ్డి.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-తొగుట

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలప డం హర్షించదగ్గ విషయం అని తుక్కాపూర్ రెడ్డి సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువా రం తుక్కాపూర్ గ్రామంలో రెడ్డి సంఘం అధ్యక్ష కార్యదర్శులు సి.హెచ్ శ్రీనివాస్ రెడ్డి, సి.హెచ్ నరేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సంఘం సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల ఉద్యమం ఫలితంగా కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మంగళ వారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో రెడ్డి కార్పొ రేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం అభినందనీయమన్నారు. గత వారం తుక్కాపూర్ రెడ్డి సంఘ భవనం కోసం కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచా ర్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నీ కలిసి విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రెడ్డి సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాల ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం మండల అధ్యక్షులుగా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ -రాయపోల్

రాయపోల్ మండల భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) అధ్యక్షుడిగా రాయపోల్ మండల కేంద్రం రాయపోల్ గ్రామానికి చెందిన భాగన్నగారి సుఖేందర్ రెడ్డిని నియమించినట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాజాగారి రాజ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బహత్తరమైన బాధ్యతలను అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, గజ్వేల్ రామచంద్రం, రాజ గౌడ్, నీల చంద్రం, తిరుపతి రెడ్డి, కృష్ణ గౌడ్, తూర్పు లక్ష్మణ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితే ఫలితం బిజెపిదే విజయం

నవతెలంగాణ -గజ్వేల్ : వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి విజయానికి అందరూ కష్టపడితే విజయం బిజెపి వైపు ఉంటుందని మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. గురువారం గజ్వేల్ బిజెపి సీనియర్ నేతలు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో రఘునందన్ రావు ను ఆయన ఇంటిలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకుపోయి గజ్వేల్ నియోజకవర్గంలో భారీ మెజార్టీని తీసుకురావాలని ఆయన సూచించారు. ఇంటింటి ప్రచారాన్ని ఇప్పటినుండే ప్రారంభించాలని కార్యకర్తలు నాయకులు చురుకుగా పని చేయాలని ఆయన కోరారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవాలని ఆయన సూచించారు. మెదక్ పార్లమెంట్ స్థానం బిజెపి గెలిస్తే గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ బిజెపి కో కన్వీనర్ బండార్ మహేష్, పంజాల అశోక్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, శ్రీనివాస్, నాయిని సందీప్, ఆనంద్ , సాయి గౌడ్, మైస విజయ్, మల్యాల స్వామి, లింగం ముదిరాజ్, సాయి, మల్లేశం, రాఖి పాల్గొన్నారు.

బిజెపి కోసం అందరూ పాటుపడాలి

నవ తెలంగాణ-మిరు దొడ్డి : దేశాభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేసే బీజేపీ పార్టీని మరోసారి కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దేవరాజు అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా రఘునందన్ రావు పేరును బిజెపి పార్టీ ప్రకటించడం హర్షనీయమన్నారు. బిజెపి నాయకులు మల్లేశం, రవి, యాదగిరి పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎంకు కృతజ్ఞతలు

నవతెలంగాణ- చేగుంట : ఎన్నో సంవత్సరాల మున్నూరు కాపుల కల సహకారం అయినందుకు కార్పొరేషన్ ప్రకటన చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నమని చేగుంట మండలం చందాయిపేట మాజీ సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌కి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకి, చేగుంట అన్ని గ్రామాల మున్నూరు కాపులు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మున్నూరు కాపులు కుల సోదరులకు అందరికీ మున్నూరు కాపుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

సతీష్‌గౌడ్ విగ్రహావిష్కరణ

వతెలంగాణ - చేగుంట : చేగుంట మండలంలోని పొలంపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త ర్యాపాకుల సతీష్ గౌడ్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతని జ్ఞాపకార్థం ,ప్రథమ వర్ధంతి సందర్భంగాదుబ్బాక బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, కుటుంబీకులతో తన వ్యవసాయ పొలం వద్ద సతీష్ గౌడ్ విగ్రహన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బంధువులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.